


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక



తేది.01.10.2025,బుధవారము,ఆశ్వయుజ శుద్ధనవమి
(మహానవమి)

**శ్రీ మహిషాసుర మర్దినిదేవి**

అయిగిరినందిని ! నందితమేదిని ! విశ్వవినోదిని ! నందినుతే !
గిరివరవింధ్యశిరోధినివాసిని ! విష్ణువిలాసిని! జిష్ణునుతే !
భగవతి ! హే శితికంఠకుటుంబిని ! భూరికుటుంబిని!భూరికృతే !
జయజయ ! హే మహిషాసురమర్దిని ! రమ్యకపర్దిని! శైలసుతే !

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ కనకదుర్గమ్మవారు శ్రీ మహిషాసురమర్దినీదేవిగా దర్శనమిస్తారు. అష్టభుజాలతో అవతరించి సింహవాహినియై,దుష్టుడైన మహిషాసురుని సంహరించి శ్రీదుర్గాదేవి దేవతల,ఋషుల,మానవుల కష్టాలను తొలగించింది. మహిషాసురమర్దినీదేవి అలంకారములో ఉన్న శ్రీఅమ్మవారిని దర్శించడం వలన అరిష్వర్గాలునశిస్తాయి, తత్ఫలితంగా సాత్వికభావం ఉదయిస్తుంది. సర్వదోషాలు పటాపంచలు అవుతాయి. ధైర్య,స్థైర్య,విజయాలు చేకూరుతాయి.

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:219 బుధవారం, 1-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# ఆనిధులే కీలకం..

**– ఏపీకి పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి – ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వినతి**





**ఢిల్లీ, ,సెప్టెంబరు 30 లక్ష్యం న్యూస్:–**
ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్‌కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

## బిహార్ ఓటర్ల తుది జాబితా విడుదల



**(పాట్నా: నుంచి )**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయం లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను చేపట్టిన ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు మధ్యాహ్నం 3.00 గంటలకు ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. సవరించిన ఓటర్ల జాతాను ఈసీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. బిహార్‌లో 22 ఏళ్ల తర్వాత స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఈసీ చేపట్టడం ఒక విశేషం. ఓటర్ల తుది జాబితా ఆధారంగానే అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించనుంది. తుది జాబితా కాపీలను అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు పంపిస్తామని బీహార్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) తెలిపారు. వీరితో పాటు గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు కూడా ఈ జాబితాను షేర్ చేస్తామని చెప్పారుఎస్ఐఆర్ వివాదంబీహార్‌లో ఈసీ ఇటీవల చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చుట్టూ వివాదం తలెత్తింది. బీజేపీకి అనుకూలంగా ఓటర్ల జాబితాను ఎలక్షన్ కమిషన్ టాంపరింగ్ చేస్తోందని విపక్ష పార్టీల నుంచి తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. ఈ ప్రక్రియను నిలిపివేయాల్సిందిగా కోరుతూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ఆ విజ్ఞప్తులను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చుతూ, తుది జాబితా ప్రచురించిన తర్వాత ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలితే మొత్తం ప్రక్రియనే ఆపేస్తామని హెచ్చరించింది. దీనిపై తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. బిహార్‌లో ఈసీ టీమ్ పర్యటనకాగా, అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతను సమీక్షించేందుకు ఎన్నికల కమిషన్ టీమ్ ఈనెల 4,5 తేదీల్లో బిహార్‌లో పర్యటించనుంది. వచ్చే వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. ఛాత్ పండుగ పూర్తయిన తర్వాత అక్టోబర్‌లో తొలి విడత ఎన్నిక జరగవచ్చని అంచనా వేస్తున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఉప ఎన్నికలను పర్యవేక్షించేందుకు 470 మంది పరిశీలకులను ఈసీ ఇప్పటికే నియమించింది. 243 మంది సభ్యుల ప్రస్తుత బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది

## ఎయిర్‌బస్ కు ఏపీ ఆహ్వానం ..

**– ఆంధ్రప్రదేశ్ లో ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన**



**ఢిల్లీ, ,సెప్టెంబరు 30 లక్ష్యం న్యూస్:–**
ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. మంగళవారం నాడు ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ మొదటి సారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్... ఆంధ్రప్రదేశ్ కి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్లో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. ఏపీలో ఎయిర్ బస్ సంస్థకు అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయని లోకేశ్ వెల్లడించారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్ పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వారికి భరోసా ఇచ్చారు. వేగవంతమైన అనుమతులతో సహా అన్ని సదుపాయాలను సింగిల్ విండో ద్వారా అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్ బస్ కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని మంత్రి నారా లోకేశ్ ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా హాజరయ్యారు.

## పాకిస్థాన్‌పై గెలవాలనే కసితో ఆడా..



**హైదరాబాద్ లక్ష్యం న్యూస్:**ఆసియా కప్ ఫైనల్ లాంటి ముఖ్య మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు తనను తీవ్రమైన ఒత్తిడికి గురిచేశారని, అయితే వాటన్నింటినీ పక్కనపెట్టి బ్యాట్‌తోనే సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నానని భారత యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ వెల్లడించాడు. దేశం కోసం ఆడుతున్నప్పుడు ఇలాంటి ఒత్తిళ్లు సహజమేనని, వాటిపై కాకుండా లక్ష్యంపైనే తన దృష్టిని కేంద్రీకరించినట్లు తెలిపాడు. హైదరాబాద్‌లోని లింగంపల్లిలోని లేగల స్పోర్ట్స్ ఎరీనా మైదానంలో అభిమానులతో ముచ్చటించిన సందర్భంగా తిలక్ వర్మ ఈ వ్యాఖ్యలు చేశారు . ఆసియా కప్ ఫైనల్‌లో చేసిన బ్యాటింగ్ తన కెరీర్‌లోనే ఎంతో విలువైందని ఆయన అభిప్రాయపడ్డాడు. జట్టు సభ్యులందరి సమష్టి కృషితోనే విజయం సాధ్యమైందని స్పష్టం చేశాడు. తన క్రికెట్ ప్రయాణంలో ఈ స్థాయికి రావడానికి తన తల్లిదండ్రులు, కోచ్ అందించిన ప్రోత్సాహమే కారణమని, చిన్నప్పటి నుంచి వారు తన కోసం ఎంతో కష్టపడ్డారని తిలక్ వర్మ పేర్కొన్నాడు.

## హిందూ ధర్మానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట



**నెల్లూరు,సెప్టెంబరు 30 లక్ష్యం న్యూస్:–**
ఏపీ లో కూటమి ప్రభుత్వం హిందూ ధర్మానికి, సంప్రదాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 5,600 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాల కోసం రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని విడుదల చేస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి ప్రకటించారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన మంత్రి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హిందూ ధర్మానికి సంబంధించిన హామీలను వేగంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మరిన్ని వివరాలు వెల్లడిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 600 మంది వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్చకులకు రూ.15 వేలు, దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున భృతిని కల్పిస్తున్నామని వివరించారు. దేవాలయ ట్రస్ట్ బోర్డులలో నాయీబ్రాహ్మణులకు సభ్యులుగా అవకాశం కల్పించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించామని పేర్కొన్నారు.దేవాలయాల ఆస్తుల పరిరక్షణ తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని మంత్రి ఆనం ఉద్ఘాటించారు. ఇందుకోసం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డీజీపీలతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో హిందూ సంప్రదాయాలను పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ ధర్మానికి సంబంధించి ఇచ్చిన హామీలలో ఇప్పటికే 98 శాతం పూర్తి చేసిందని ఆయన స్పష్టం చేశారు.

## బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు

**– గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థశారథి**



**మంగళగిరి ,సెప్టెంబరు 30 లక్ష్యం న్యూస్:–**
బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు అని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థశారథి అన్నారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతి బీరకాయలో నెయ్యి ఎలా ఉంటుందో అన్నదే వైసీపీ వ్యవహార శైలిలా ఉందని కొలిచారు. “నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ” అని చెప్పుకునే వర్గాలపై జగన్ గారి చూపే ప్రేమ కూడా అదే రకంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ఒక బీసీ నాయకుడు చంద్రయ్య గారి కుటుంబానికి న్యాయం చేయాల్సి ఉన్నా వైసీపీ అడ్డుకొని ఉండటాన్ని ఉదాహరించి, అది బీసీల పట్ల వారి ప్రేమ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుందని అన్నారు. జగన్ పాలనలో ప్రభుత్వంలోని అన్ని ముఖ్య పదవులన్నీ, చైర్మన్ పోస్టులు, ముఖ్య సలహాదారుల పదవులు ఏకపక్షంగా అగ్రవర్ణాలకు, వారి సొంత సామాజిక వర్గానికి మాత్రమే ఇచ్చారన్నారు. ప్రజలు ఈ విషయాలను మర్చిపోలేదని, చంద్రయ్య కుటుంబానికి ఒక మంచి పరిష్కారం రావాలనే సందర్భంలో ఎందుకు అడ్డుకుంటుందో వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి, వారి సామాజిక గౌరవానికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు పరిశీలించాలన్నారు. వైన్ షాప్స్, మద్యం దుకాణాల్లో గౌడ కులస్తులకు కోసం 10 శాతం రిజర్వేషన్లు కల్పించి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. గౌడ సోదరుల ఆర్థిక స్థితిని బలోపేతానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం బలహీన వర్గాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక సహాయం పెంచడం, గౌరవ వేతనాల్ని పెంచడం, హ్యాండ్లూమ్‌కి విద్యుత్ యూనిట్లు మంజూరు చేయడం, నేతన్నలకు సంవత్సరానికి ఆర్థిక సహాయం వంటి అనేక సంక్షేమ చర్యలు చేపట్టిందని, ఇవినన్నీ బలహీన వర్గాల సంక్షేమానికి తీసుకొచ్చిన సూచనలేనని ఆయన స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు ఉద్యోగాలపెంపు, డిఎస్సీ మాదిరిగా 16,500 మందిని నియమించడం, పోలీస్, హెల్త్ డిపార్ట్మెంట్లలో వేలాది ఉద్యోగాల కల్పన వంటివి చేపట్టామని గుర్తుచేశారు. చంద్రయ్య గారి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలన్నప్పుడు ఎందుకు ఆపేస్తున్నారనే ప్రశ్నకు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ లేదా ప్రభుత్వ స్థాయిలో పలుమార్లు ఉద్యోగాలు, ఆర్థిక సహాయం సమకూర్చిన విషయాలను గుర్తు చేశారు.

## ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా నోరు మెదపని చంద్రబాబు

**– వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి**




**తాడేపల్లి: ,సెప్టెంబరు 30 లక్ష్యం న్యూస్:–**
కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును పెంచేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలోనూ, రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర హాని జరుగుతుందని తెలిసి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం స్పందించకపోవడం దారుణమని వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ఆల్మట్టి ఎత్తు పెంచడం వల్ల రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా సీఎం చంద్రబాబు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చించకుండా వైయస్ జగన్‌ని దూషించి, వ్యక్తిత్వ హననం చేయడానికే వాడుకున్నారని సతీష్‌రెడ్డి ధ్వజమెత్తారు. అసెంబ్లీలోని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్, చిరంజీవి గురించి బాలకృష్ణ నోటికొచ్చినట్టు మాట్లాడుతుంటే అక్కడే ఉన్న సీఎం చంద్రబాబు చోద్యం చూస్తున్నారా అని నిలదీశారు. చంద్రబాబు ఉద్దేశపూర్వకంగానే బాలకృష్ణతో చిరంజీవిని తిట్టించారని, కాపు సమాజంపై తమ విద్వేషాన్ని ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి ఉంటే వైయస్సార్సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...

– ఆల్మట్టి ఎత్తు పెంపుతో రాయలసీమకు అన్యాయం

కర్నాటకలో కృష్ణానదిపై ఆల్మట్టి ఎత్తును పెంచే ప్రక్రియను అక్కడి ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగిస్తుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు చోద్యం చూస్తూ కూర్చున్నాడు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచే పనులను కర్ణాటక ప్రభుత్వం శరవేగంగా పూర్తి చేయడానికి సిద్ధమైంది. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 5.1 మీటర్లు పెంచడం ద్వారా 123 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్ 223 టీఎంసీలకు పెరగనుంది. ప్రాజెక్టు సామర్థ్యం దాదాపు 100 టీఎంసీలు పెరుగుతుంది. ఈ ప్రాజెక్టు ఎత్తు పెంచితే దిగువన కృష్ణా జలాల మీద ఆధారపడ్డ రాయలసీమ ప్రాంతానికి, నాగార్జున సాగర్ నీటి మీద ఆధారపడిన రైతాంగానికి తీవ్రమైన నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. గుట్టుచప్పుడు కాకుండా కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తును పెంచడానికి చకచకా ఏర్పాట్లు చేసుకుంటూ పోతుంటే చంద్రబాబు మాత్రం చడీచప్పుడు లేకుండా కళ్లప్పగించి చూడటాన్ని రైతులు జీర్ణించుకోలేపోతున్నారు.

## ప్రభుత్వ పనులను ప్రజల్లోకి..



**ఢిల్లీ, ,సెప్టెంబరు 30 లక్ష్యం న్యూస్:–**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమర్థ, అసమర్థ పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు వివిధ అంశాలపై మాట్లాడారు.గత ప్రభుత్వం 'ట్రూ అప్' ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారం మోపిందని, కానీ తమ కూటమి ప్రభుత్వం 'ట్రూ డౌన్' పేరుతో ఛార్జీలను తగ్గిస్తోందని సిఎం తెలిపారు. పీక్ అవర్స్‌లో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయకుండా, స్వాపింగ్ విధానాన్ని అనుసరించడం వల్లే తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. సౌర, పవన విద్యుత్ వంటి సంప్రదాయేతర ఇంధన వనరులపై దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీ అంశాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్ర జనాభాలో 13 శాతం మందికి తమ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో పెన్షన్ల కోసం ఏటా కేవలం రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రూ.33 వేల కోట్లకు పైగా పంపిణీ చేస్తోందని పోల్చి చెప్పారు. ఈ తేడాను ప్రజలు గమనించేలా చేయాలన్నారు.“సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి, వారు ఈ పథకాలను ఓన్ చేసుకునేలా చూడాలి. పార్టీ నేతలు, కార్యకర్తల వ్యవహార శైలి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి,” అని చంద్రబాబు స్పష్టం చేశారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు అందించే పథకం వంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ వైపు నిలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, కూటమికి లభించిన అద్భుత విజయాన్ని నిలబెట్టుకుంటూ పార్టీలను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## ప్రత్తిపాటి వెంకట కుమారి



**చిలకలూరిపేట సెప్టెంబర్ 30 లక్ష్యంన్యూస్**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ 11వ వార్డ్ అధ్యక్షులు బెజ్జం రవి కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి హాజరై, నూతన దంపతులను ఆశీర్వాదించి, వారికి వివాహ మహెూత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్ ఖాన్, జవ్వాజి మదన్, కందుల రమణ, మద్దుమాల రవి, పిల్లి కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, మోహన్, ముల్లా కరీముల్లా, పిల్లి లెనిన్, షేక్ అజార్, కొండా శ్రీను, ప్రతాప్, సుభాని, వార్డ్, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన యువనాయకులు మండలనేని చరణ్ తేజ



**చిలకలూరిపేట సెప్టెంబర్ 30 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని సుగాలి కాలనీ, గడియార స్తంభం సెంటర్, మెయిన్ బజార్, బాబు గారితోట లో కొలువై ఉన్న శ్రీ మారెమ్మ తల్లి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు మూడవ సంవత్సరం అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. జై భవాని భక్త బృందం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహెూత్సవంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గం జనసేన యువనాయకులు మండలనేని చరణ్ తేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. పట్టణం లోని సుగాలి కాలనీ లో అమ్మవారి దేవస్థానం లో నిర్వహించిన అన్నప్రదం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,స్వీకరించిన అనంతరం ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న భక్త బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

# పదవి బాధ్యతలు స్వీకరించిన కామినేని సాయిబాబు




**యడ్లపాడు సెప్టెంబర్ 30 లక్ష్యం న్యూస్**

బీసీ నేత, మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ సభ్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించారు. సాయిబాబా మాట్లాడుతూ నాకు పదవి రావడానికి కృషిచేసిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు, నియోజకవర్గంలో వివిధ హెూదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్టపడతానని అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు వెన్నెముకని, అలాంటి తెలుగుదేశం పార్టీలో బీసీని అయిన నన్ను గుర్తించి నాకు పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రి శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు నా జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో మెరుగుపడిన ప్రజల ఆర్థిక పరిస్థితి

## కొమ్మాలపాటి



వ్యాపారస్తులు,వినియోగదారులతో మాట్లాడుతున్న కొమ్మాలపాటి.

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్):**

రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిన విధంగానే జీఎస్టీ తగ్గింపుతో ప్రజల తలసరి ఆదాయం మెరుగుపడుతుందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి టౌన్ పర్యటించి పలు కిరాణా, మెడికల్ , ఎలక్ట్రానిక్ దుకాణాలను సందర్శించి వ్యాపారస్తులు, వినియోగదారులతో కొమ్మలపాటి మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ గారు మాట్లాడుతూ...దేశంలో విప్లవాత్మమైన మార్పులతో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి జీఎస్టీని తగ్గించారని, దీని వలన సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందని కొమ్మలపాటి చెప్పారు. ఒక్కొక్క కుటుంబానికి నెలకి మూడు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు లబ్ది చేకూరుతుందన్నారు. తగ్గించిన జీఎస్టీ అమలకు వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. దీపం పథకంలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తిలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ఇప్పటికే ప్రజలు పొదుపు చేసుకుంటున్నారన్నారు.మరింతగా ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చేందుకు జీఎస్టీ తగ్గింపు దోహదపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు , ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గారు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఉండడం వలన భారత దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే ఐదో స్థానంలో నిలపడం అభినందనీయమన్నారు. వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకున్న ప్రత్తిపాటి వెంకట కుమారి








**చిలకలూరిపేటసెప్టెంబర్30(లక్ష్యంన్యూస్)**

మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి దసరా పండుగ సందర్భంగా పట్టణంలో ని చౌత్ర సెంటర్ , మెయిన్ రోడ్డులో గల శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ గంగా పార్వతి సమేత ఉమామహేశ్వర స్వామి దేవస్థానం, గీత మందిరం, రామాలయం, దేవస్థానలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ప్రత్తిపాటి వెంకట కుమారి ని సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మూల నక్షత్రం సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట కుమారి మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అందరికీ అమ్మవారి ఆశీస్సులు అందాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మున్సిపల్ కాన్సిలర్లు, ఆర్యవైశ్య ప్రముఖులు, దేస్థానం కమిటీ వారు పాల్గొన్నారు.

## "సోమిరెడ్డి గ్రావెల్ దోపిడీ.. మూడు పువ్వులు.. ఆరు కాయలు"

# మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతున్న సోమిరెడ్డి గ్రావెల్ దోపిడీ

**నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం. సెప్టెంబర్ 30(లక్ష్యం ప్రతినిధి )**

– సర్వేపల్లి నియోజకవర్గం, పలుకులూరువారిపాళెం గ్రామం నుండి యథేచ్ఛగా గ్రావెల్ అమ్మకాలు.

– సర్వేపల్లిలో సోమిరెడ్డి నిత్యం అనేక ప్రాంతాల నుండి వందల సంఖ్యలో లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లలతో అక్రమ గ్రావెల్ మైనింగ్ చేస్తూ వందల కోట్లు దిగమింగుతున్నాడు.

– సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకుల అక్రమ గ్రావెల్ త్రవ్వకాల ప్రాంతాల ఆధారాలు, ఫోటోలతో సహా ప్రదర్శిస్తున్నా, అధికారులలో చలనం కలగడం లేదు.

– సోమిరెడ్డి బెదిరింపులతో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు కొనసాగిస్తున్నా, మైనింగ్, రెవిన్యూ, పోలీసు శాఖ అధికారులు మిన్నకుండిపోవడం గమనార్హం.

– సోమిరెడ్డి అక్రమ మట్టి, గ్రావెల్, ఇసుక తవ్వకాలపై ప్రభుత్వం మారిన వెంటనే విచారణ జరిపిస్తే, సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకులతో పాటు, సంబంధిత అధికారులు కూడా విచారణను ఎదుర్కొని భారీ మూల్యం చెల్లించుకోవడం ఖాయం

– సర్వేపల్లిలో సహజ వనరులను కొల్లగొడుతూ, గ్రావెల్, ఇసుక, మట్టి, బూడిద అక్రమంగా తరలిస్తూ, ప్రభుత్వ, ప్రైవేటు భూములను ఆక్రమిస్తూ, ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలలో ఉద్యోగాలు అమ్ముకుంటూ, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ, ఇరిగేషన్ శాఖలో అక్రమ బిల్లుల పేరిట కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడుతూ, కాంట్రాక్టర్లను వ్యాపారస్తులను బెదిరిస్తూ, బ్లాక్ మెయిల్ చేస్తూ, ఆస్తులను కూడబెట్టుకుంటున్న విధానాన్ని చూసి నివ్వెరపోతున్న సర్వేపల్లి ప్రజలు.







# రెండు సంవత్సరాలు పూర్తిచేసుకున్న భరతమాత అన్నప్రసాద వితరణ పథకం

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్):**

భరతమాత అన్నప్రసాద వితరణ పథకం నేటి సేవా కార్యక్రమంతో 730 వరోజు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా సీనియర్ న్యాయవాది, భరతమాత అన్నప్రసాద వితరణ పథకం రూపశిల్పి దివ్వెల శ్రీనివాసరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సత్తెనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో భరతమాత అన్నప్రసాద వితరణ పథకం 730 వ రోజు జరిగింది.ఈనాటి కార్యక్రమం యొక్క దాత మాచవరం మండలం, పిన్నెల్లి గ్రామవాసి, మాచవరం మండలం ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి దేవరపల్లి గౌరీశంకర్ యొక్క జన్మదిన సందర్భంగా, వారియొక్క ఆర్థిక సహాయంతో 121 మంది నిరుపేదలకు ఉచితంగా భోజనం అందించటం జరిగింది. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను బీజేపీ పట్టణ అధ్యక్షులుగా చేసిన సమయంలో 500 రోజులు దాతల సహకారంతో బీజేపీ కార్యాలయము వద్ద అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు చేతులమీదుగా సేవా కార్యక్రమం చేయటం జరిగింది. తర్వాత మరో 100 రోజుల వరకు అనగా 600 రోజు వరకు దాతల సహకారంతో పట్టణంలోని గీతా మందిరం వద్ద చేయగా అనంతరం సత్తెనపల్లి పట్టణంలోని 12 కాలనీలు నిరుపేదలు ఉండేవి ఎంచుకొని ఈ రోజు అనగా 730 రోజు అనగా రెండు సంవత్సరాల పూర్తి చేసుకోవటం జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి మొదటి రోజు దాత అయిన న్యాయవాది బత్తిన శ్రీనివాసబాబు కు, ఈ రెండు సంవత్సరాల పాటు దాతృత్వ హృదయం కలిగి ఈ పథకానికి ఆర్థిక సహాయం అందించిన వారికి,నాతోపాటు ఈ కార్యక్రమంలో సేవలు అందిస్తున్న దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు, కుంచనపల్లి శ్రీనివాసరావులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రుచి కరమైన భోజనాన్ని అందించిన సూరే సుబ్బారావు, జ్యోతి దంపతులకుబీ ఒగిబోయిన కొండలుకు హృదయ ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఈనాటి దాతకు,వారి కుటుంబ సభ్యులకు, ఈనాటి కార్యక్రమంలో సేవలు అందించిన దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు, వీరి వీరాంజనేయులుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.మొత్తం మీద ఈ పథకానికి ఒక్క రూపాయి కూడా పబ్లిసిటీకి ఖర్చు చేయక పోయినా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జనంలోకి తీసుకెళ్లిన సోషల్ మీడియా మిత్రులకు,ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు లో కూడా ఇదే స్ఫూర్తితో దాతల సహకారంతో నిజాయితీ, క్రమశిక్షణలతో కొనసాగిస్తామని అన్నారు..



భోజనము అందజేస్తున్న అన్నప్రసాద వితరణ పథకం సభ్యులు

# మెగా డీఎస్సీ విజేతల సన్మాన కార్యక్రమం

## నందిగామ నియోజకవర్గంలో చారిత్రక ఘట్టం






**లక్ష్యం న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులలో నందిగామ నియోజకవర్గం నుంచి 69 మంది విజేతలు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా నందిగామలోని పాత బస్టాండ్ సెంటర్ బాబు జగజీవన్ రావు భవనంలో 55 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.రాష్ట్రంలోనే తొలిసారిగా నియోజకవర్గ స్థాయిలో ఈ తరహా కార్యక్రమం జరగడం విశేషం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం ద్వారా వారి సేవలకు కృతజ్ఞతలు తెలుపారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించి, రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ కేవలం 15 నెలల వ్యవధిలోనే మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డీఎస్సీపై తొలి సంతకం చేసి,ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 15 సంవత్సరాల పాలనలో 12 సార్లు డీఎస్సీ నిర్వహించి దాదాపు 2 లక్షల మందిని ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన చంద్రబాబు సేవలు ఆజన్మంతం గుర్తుంచుకోవాల్సినవే. ఈ మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల జీవితాల్లో కొత్త శకం ప్రారంభమైంది. ఇది వారి వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడడమే కాక, రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం పార్టీలకు అతీతంగా, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ, నందిగామ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నేతలు, నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజానికం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నందిగామలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## అమ్మవారి దర్శనం, అన్నప్రసాద వితరణ





**నందిగామ లక్ష్యం న్యూస్**

పట్టణం 16వ వార్డు దుర్గా నగర్‌లో మంగళవారం నాడు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చేరుకున్న తంగిరాల సౌమ్య భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వితరించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు.దసరా శరన్నవరాత్రులు సాంప్రదాయాలు, సంస్కృతులను గుర్తు చేస్తూ మహిళా శక్తిని వెలుగులోనికి తెస్తాయని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, భక్తులు ఎమ్మెల్యే ని ఆత్మీయంగా పలకరించి, వారి పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి మాస్టర్ ప్లాన్ పారదర్శకంగా తయారు చేయాలి.

- ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మేధావుల అభిప్రాయాలు సేకరించాలి.
- లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్):**

సత్తెనపల్లి పురపాలక సంఘం రాబోయే 25 ఏళ్ల భవిష్యత్తు అవసరాలు దృష్టిలో ఉంచుకుని తయారు చేస్తున్న మాస్టర్ ప్లాన్ అధికారులు పారదర్శకంగా తయారు చేయాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. మాస్టర్ ప్లాన్ అంటే ప్రభుత్వం యొక్క దీర్ఘకాలిక ప్రణాళికని ఇందులో నివాస ప్రాంతాలు, వ్యాపార,వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ, మౌలిక



మాట్లాడుతున్న జొన్నలగడ్డ.

సదుపాయాలు, పర్యావరణ తదితర వాటిని ఏయే ప్రాంతాలు, సర్వే నెంబర్లలో ఏర్పాటు చేయాలో ప్రణాళిక బద్ధంగా తయారు చేయటమని పేర్కొన్నారు. అంతటి బృహత్తరమైన ప్రణాళికను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలకు అనుగుణంగా తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే దీనికి భిన్నంగా మూడ్రోజుల క్రితం అధికారులు గోప్యంగా కొంత మందితో సమావేశం ఏర్పాటు చేయటాన్ని సాక్షాత్తు కౌన్సిల్ సమావేశంలో మెజార్టీ కౌన్సిలర్లు ప్రశ్నించారని పేర్కొన్నారు. దీనిని బట్టి చూస్తే ప్రజలు, ఆయా వర్గాల భాగస్వామ్యం లేకుండా గోప్యంగా కొద్దిమందితో సమావేశం ఏర్పాటులో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఇకనైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి సత్తెనపల్లి భౌగోళిక, నైసర్గిక స్వరూపాన్ని బట్టి వివిధ రంగాలు ఏ ఏ ప్రాంతాల్లో ఉండాలో ప్రజాభిప్రాయం ప్రకారంగా పారదర్శకంగా మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆయన సూచించారు.

# బొల్లు శంకర రావు ప్రధమ వర్ధంతి సభ

**చిలకలూరిపేట సెప్టెంబర్ 30 లక్ష్యం న్యూస్**

సీనియర్ నాయకులు కామ్రేడ్ బొల్లు శంకరరావు ప్రథమ వర్ధంతి బొప్పూడి గ్రామంలో ఆయ న స్వగృహ లో సిపిఎంపల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రా ధాకృష్ణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి జి. విజయ కుమార్ మాట్లాడుతూ ధనిక వర్గంలో జన్మించి ఆనాటి సీనియర్ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్యా, పోపూరి రామారావు,ల ప్రభావంతో సిపిఎంలో క్రియాశీలక సభ్యత్వం నుంచి డివైఎఫ్ఐ కార్యదర్శి, అధ్యక్షులుగా కొంత కాలం పని చేశారు. రైతు సంఘానికి డివిజన్ కార్యదర్శిగా,సిపిఎం మండల కార్యధర్శిగా,జిల్లా కమిటీ సబ్యులుగా అంచ లంచలుగా ఎదిగి అనేక ఉద్యమాల కు నాయకత్వం వహించి ముందుకు నడి పిన వ్యక్తి బొల్లు శంకరరావు అని అన్నారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ ఇటు వంటి నిజాయితి గల నాయకులు చనిపో వడం వారి



కుటుం భానికే కాక పార్టీకి కూడా తీరని లోటు అన్నారు. ఈయన జీవితం చివరి వరకు పార్టీలో చురుగ్గా పాల్గొన్నార న్నారు. కొంత కాలం అనార్యగ్యంగా ఉండి మరణించా రన్నారు. ఈయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శంకరావుతో ఉన్న అనుబం ధాన్ని గుర్తుకు తెచ్చుకోవతమే కాకుండా ఆయన అడుగు జాడలలో తప్పక నడవాలన్నారు. ముఖ్యం గా ప్రస్తుత తరము వారు బొల్లు శంకర రావు ఏ ఆశయం కోసం అయితే పనులు, ఉద్యమాలు చేశారో ఆ ఆశయాలకు అను గుణంగా పని చెయ్యాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో భార్య. బొల్లు కోటేశ్వరమ్మ, కుమార్తెలు.విజయ గౌతమి, నవీన భారతి,అల్లుళ్లు, కుటుంభ సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు చలమయ్య, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు ఏ. గోపాలరావు, ఏ.లక్ష్మీశ్వ ర్ రెడ్డి, చిలకలూరిపేట పట్టణ కమిటీ కార్య దర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఎన్. కాళిదా సు, జి. పద్మారా వు,హరి పోతురాజ,యుటిఎఫ్ జిల్లా నా యకులు కె. శ్రీ నివాస్ రెడ్డి, కే. లక్ష్మణ్, టి.ప్ర తాప రెడ్డి,సాతులూరు బాబు, కుటుంబ స భ్యులు అభిమా నుల, గ్రామ ప్రజలు పాల్గొ న్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్):**

మాజీ ముఖ్యమంత్రివర్యులు వై ఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు,టీ జే ఆర్ సుధాకర్ బాబు,కొమ్మూరు కనకారావు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నరసరావుపేటలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దీనికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,బొల్లా బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి సమన్వయకర్త సుధీర్ భార్గవరెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకా జైపాల్ ఆధ్వర్యంలో పార్టీ ఎస్సీ సెల్ విభాగ నాయకులు ప్రత్యేక వాహనాల్లో నరసరావుపేట అంబేద్కర్ విగ్రహం వద్దకు తరలి వెళ్లడం జరిగింది. వారిలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దింటి





నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి,బొల్లా,స్టేట్ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ జయపాల్ తదితరులు

నాగేశ్వరరావు, దళిత నాయకులు జూపల్లి పాల్, వేల్పుల అఖిల్, చిలకా రమణయ్య, ముప్పాళ్ళ మండల కన్వీనర్ చావా రమేష్, రాజుపాలెం మండల కన్వీనర్ బోదాల సీతారామయ్య, తొండపి సర్పంచి బోరుపోతు కాటయ్య, గర్లపాడు ఎంపీటీసీ జొన్నలగడ్డ సాగర్, అంకాల డేవిడ్, గుంటగాని అభి, బండారు అనిల్, ప్రకాష్, మైనార్టీ నాయకులు జానీ తదితర నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ - రౌండ్ 8 ఫలితాలు




**చేబ్రోలు సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్)::**

గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ వేదికగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ ఎనిమిదో రౌండ్ ముగిసే సరికి, పీఎస్‌పీబీకి చెందిన నాలుగుసార్లు జాతీయ విజేత జీఎం కృష్ణన్ శశికిరణ్ తన జట్టు సహచరుడు జీఎం దీప్ సెం గుప్తాపై గెలిచాడు. అదే జట్టుకు చెందిన మరో గ్రాండ్‌మాస్టర్ అభిజీత్ గుప్తా యూపీకి చెందిన ఐఎం ఎలెక్ట్ అజయ్ సంతోష్ పర్వతరెడ్డిపై విజయం సాధించారు. దీంతో సశికిరణ్, అభిజీత్‌లు చెరో 7 పాయింట్లతో టాప్‌లో నిలిచారు. వీరికి సగం పాయింట్ వెనుక ఆరు మంది ఆటగాళ్లు (తమిళనాడు జీఎం ఇనియన్, రైల్వేస్ జీఎం దీపన్ చక్రవర్తి, నలుగురు ఐఎంలు) ఉన్నారు. రూయ్ లోపెజ్ గేమ్‌లో సశికిరణ్, దీప్ పావుల నిర్మాణాన్ని కుదిపేసి పైచేయి సాధించాడు. చివర్లో జరిగిన క్వీన్, మైనర్ పీస్ పోరులో దీప్ చేసిన తప్పు చెక్‌తో సశి సులభంగా గెలిచాడు. చెక్‌మేట్ లేదా క్వీన్ నష్టం తప్పదని గ్రహించిన దీప్ రాజీనామా చేశాడు. ఐఎం అజయ్‌తో జరిగిన కింగ్స్ ఇండియన్ డిఫెన్స్ మ్యాచ్‌లో అభిజీత్ నిరంతర దాడి చేస్తూ, 68 మూవ్‌లలో విజయం సాధించాడు. టాప్ సీడ్ జీఎం పి. ఇనియన్ (తమిళనాడు) తన సహచరుడు ఐఎం హర్ష్ సురేష్‌పై ఘన విజయం సాధించాడు. సిసిలియన్ డిఫెన్స్‌లోని కనాల్ అటాక్ ఆడి, నైట్ సాక్రిఫైస్ చేసి, వెంటనే బిషప్ సాక్రిఫైస్ కూడా ఇచ్చి, హర్ష్ కింగ్సైడ్‌ను కూల్చేశాడు. చివరికి క్వీన్ కోల్పోయిన హర్ష్ ఓటమిని అంగీకరించాడు. ఐదు సార్లు కామన్వెల్త్ విజేత అయిన సూర్యశేఖర్ గాంగూలీ (పీఎస్‌పీబీ) అయితే వరుసగా నాలుగోసారి డ్రాకే పరిమితమయ్యాడు. ఈ రౌండ్‌లో రైల్వేస్ ఐఎం ఎస్. నితిన్తో రూయ్ లోపెజ్ గేమ్‌లో పాయింట్ పంచుకున్నాడు. హర్యానాకు చెందిన ఐఎం ఆదిత్య ధింగ్రా ఆంధ్ర జీఎం ఎం.ఆర్. లలిత్ బాబు పై అద్భుత విజయం సాధించారు. ముప్పుతప్పించేందుకు లలిత్ రుక్‌ను వదులుకోవాల్సి రావడంతో, 48 మూవ్‌లలో అతను ఓటమి అంగీకరించాడు. రైల్వేస్ జీఎం జె. దీపన్ చక్రవర్తి ఆత్మవిశ్వాసంగా ఆడి, ఛత్తీస్‌గఢ్ ఆటగాడు ఆయాన్ గర్గ్‌పై గెలిచి స్టాండింగ్స్‌లో టాప్‌కు చేరువయ్యాడు. అదే విధంగా, కేరళ ఐఎం గౌతమ్ కృష్ణ ఒడిశాకు చెందిన హర్షిత్ రంజన్ సాహూపై నైట్ ఎండింగ్‌లో విజయం సాధించాడు. రైల్వేస్ ఐఎం ఉత్సబ్ చటర్జీ - పీఎస్‌పీబీ జీఎం సేతురామన్ ఎస్.పీ. మధ్య సిసిలియన్ డిఫెన్స్‌లో ఆసక్తికర పోరు సాగి చివర్లో పొరపాట్ల వలన డ్రాగా ముగిసింది. రైల్వేస్ ఆటగాళ్లు అరోన్యక్ ఘోష్ - అయుష్ శర్మ పోరు కేవలం 19 మూవ్‌లకే ముగిసింది. త్రిపుట పునరావృతం కారణంగా వీరిద్దరూ పాయింట్లు పంచుకున్నారు.

### ముఖ్య ఫలితాలు - 8వ రౌండ్

సశికిరణ్ కృష్ణన్ (పీఎస్‌పీబీ) 7 పాయింట్లు – ఓడించాడు – దీప్ సెంగుప్తా (పీఎస్‌పీబీ) 6 పాయింట్లు

అభిజీత్ గుప్తా (పీఎస్‌పీబీ) 7 పాయింట్లు – గెలిచాడు – అజయ్ సంతోష్ పర్వతరెడ్డి (యూపీ) 6 పాయింట్లు

ఇనియన్ పి.ఏ (తమిళనాడు) 6½ పాయింట్లు – గెలిచాడు – హర్ష్ సురేష్ (తమిళనాడు) 6 పాయింట్లు

జె. దీపన్ చక్రవర్తి (రైల్వేస్) 6½ పాయింట్లు – గెలిచాడు – ఆయాన్ గర్గ్ (ఛత్తీస్‌గఢ్) 5½ పాయింట్లు

ఆదిత్య ధింగ్రా (హర్యానా) 6½ పాయింట్లు – గెలిచాడు – ఎం.ఆర్. లలిత్ బాబు (ఆంధ్రప్రదేశ్) 5½ పాయింట్లు

గౌతమ్ కృష్ణ (కేరళ) 6½ పాయింట్లు – గెలిచాడు – హర్షిత్ రంజన్ సాహూ (ఒడిశా) 5½ పాయింట్లు

# నియోజకవర్గ పట్టణ మరియు నాలుగు మండలాల

## నూతన టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్):**

నియోజకవర్గంలో నాలుగు మండలాలకు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం మాజీ మంత్రి వర్యులు , శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అధికారకంగా ప్రకటించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని (మండలాల & పట్టణ) ప్రధాన పార్టీ కమిటీలు.

సత్తెనపల్లి (రూరల్ మండలం ) అధ్యక్షుడు అమరేశ్వరరావు ఆళ్ల,

సత్తెనపల్లి (రూరల్ మండలం ) ప్రధాన కార్యదర్శి కోటేశ్వర రావు కొదమలబీ

రాజుపాలెం మండలం అధ్యక్షుడు నర్సింహారావు అంచుల,

రాజుపాలెం మండలం ప్రధాన కార్యదర్శి పెద వేంకటేశ్వర్లు వాసాబీ

నకరికల్లు మండలం అధ్యక్షుడు ఆవులరాజు వేల్పుల,

నకరికల్లు మండలం ప్రధాన కార్యదర్శి మహంకాళి రావు మాలపాటిబీ

ముప్పాళ్ల మండలం అధ్యక్షుడు నాగేశ్వర రావు బత్తుల,

ముప్పాళ్ల మండలం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు తెల్లజర్లబీ

సత్తెనపల్లి (పట్టణం ) అధ్యక్షుడు పెద మస్తాన వలీ షేక్,

సత్తెనపల్లి (పట్టణం ) ప్రధాన కార్యదర్శి జానీ బాబు నూర్ బాషాలను నియమించారు.

# డాక్టర్ గజ్జలను సత్కరించిన

## స్టేట్ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీ

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్):**



డాక్టర్ గజ్జలను సత్కరించిన స్టేట్ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీ

సమన్వయకర్త డాక్టర్ గజ్జల ను సత్కరించిన స్టూడెంట్ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ. సత్తెనపల్లి పట్టణానికి చెందిన షేక్ మాబు ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్టూడెంట్స్ వింగ్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డిని కలసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలలో స్టూడెంట్స్ ని ఏకం చేసి నియోజకవర్గంలో గజ్జల సుధీర్ భార్గవ రెడ్డిని,రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని, తనకు ఈ అవకాశం కల్పించిన సమన్వయకర్త డాక్టర్ సుధీర్ భార్గవ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్టేట్ మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా

## ఇంటిమాల ప్రవీణ నియామకం

**లక్ష్యం న్యూస్**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రవీణ, టిడిపి నేత దేవినేని ఉమామహేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు ప్రవీణ ని దుశ్శాలువాతో సత్కరించి, ఆమెకు భవిష్యత్తు కార్యక్రమాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# డాక్టర్ నిర్మలాకొండలరావుకు కవి కోకిల గుర్రం

## జాషువా ఎక్సెలెన్స్ అవార్డు... 2005 ప్రదానం.



డాక్టర్ నిర్మల కొండలరావుకు కవి కోకిల గుర్రం జాషువా ఎక్సెలెంట్ అవార్డు ప్రధానం చేస్తున్న నిర్వాహకులు

**కర్నూలు (లక్ష్యం ప్రతినిధి) :**

కర్నూలు నవ్యాంధ్ర విద్యార్థి సమైక్య మరియు ద్రావిడ సంక్షేమ సంఘ%శీ% చైర్మన్ డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో జాషువా జయంతి అవార్డు మహాసభ జరిగింది అవార్డునుడాక్టర్ నిర్మలాకొండలరావు కు . స్కోప్ ఫౌండేషన్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు పేద విద్యార్థులకు కల్చరల్ ,సామాజిక గా విద్య ఆరోగ్య పరంగా సేవ చేస్తున్న గంగిరెద్దుల కాలనీ చెంచులు ,లంబాడీలు ,యనాదులు, గోండులు అభివృద్ధి కోసం చేస్తున్న సేవలకు "గుర్రం జాషువా ఎక్సెలెన్స్ అవార్డు 2025 " ను కర్నూల్ డిఎస్పి మహబూబ్ బాషా, డాక్టర్ రాజన్న,శర్మ గారు కమిటీ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది . ఈ అవార్డు వచ్చిన సందర్భంగా గుంటూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ పులి శ్రీనివాసులు ఐఏఎస్, బి.రాజేశ్వరరావు ఐ ఆర్ ఎస్ శ్రీ దాసరి బాలయ్య ఎక్సైజ్ డి.ఎస్.పి. కె. రవి బాబు డి.ఎస్.పి అవార్డు గ్రహీత డాక్టర్ కొండలరావుకు అభినందనలు తెలిపారు.అవార్డు గ్రహీత మాట్లాడుతూ నాకు అవార్డు రావడం ఎంతో బాధ్యతను పెంచడమే కాకుండా అభినందనలు తెలిపిన అందరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు మరియు కర్నూలు నవ్యాంధ్ర విద్యార్థి సమైక్య మరియు ద్రావిడ సంక్షేమ సంఘంనిర్వాహకుడు డాక్టర్ రాజన్నకు మరియు కమిటీ కి ధన్యవాదాలు తెలిపారు .డాక్టర్ దేవరపల్లి కొండలరావు ఫ్యాకల్టీ ఆఫ్ లైబ్రరీ సైన్స్ డిపార్ట్మెంట్ స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ మహనీయుల వేదిక ఆచార్య నాగార్జున యూనివర్సిటీ.

# ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

**గుంటూరు సెప్టెంబర్ 30 లక్ష్యం ప్రతినిధి**



రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే జీవోను వెంటనే విరమించుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ నేతలు లేళ్ల అప్పిరెడ్డి ,సుధాకర్, అంబటి మురళీకృష్ణ, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, వజ్రబాబు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలోనే అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించిన సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడారు. సీఎం చంద్రబాబు తన స్వార్థం కోసం ప్రభుత్వ వైద్య కళాశాలలనుప్రైవేటు వారికి కట్టబెట్టేందుకు కుట్రపన్నాడు అన్నారు .అంబేద్కర్ విగ్రహం వద్ద ఆత్మహత్యకు పాల్పడి అయినా సరే .ప్రైవేటీకరణను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని, ప్రభుత్వం దుర్మార్గాలను ఆపాలని, తప్పుడు కేసులు మానుకోవాలని అప్పిరెడ్డి, మోదుగుల, సుధాకర్ , వజ్రబాబు హితవుపలికారు.

## వీడిన పలకలూరు గోవిందరాజు హత్య కేసు మిస్టరీ



**గుంటూరు సెప్టెంబర్ 30 లక్ష్యం ప్రతినిధి**

పలకలూరు కు చెందిన చేనం శెట్టి గోవిందరాజు ఈనెల 19న దారుణ హత్యకు గురయ్యాడు .పలకలూరుకు సమీపంలో రోడ్డుపై చనిపోయిన ఆయనను పోలీసులు ,పోస్టుమార్టంకు పంపి కేసు దర్యాప్తు జరిపారు. అనంతరం మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ ,గోవిందరాజు అరెస్టు వైనంపై గోవిందరాజు మృతిపై వివరణ ఇచ్చారు. మీడియాతో మాట్లాడారు. గోవిందరాజు హత్య కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. పలకలూరు కి చెందిన గోవిందరాజుకు భార్యతో మనస్పర్ధలు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో ఆమె నత్తెనపల్లి కి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తితో క్యాటరింగ్ కు వెళ్లా పరిచయం పెంచుకుందన్నారు. అనంతరం అక్రమ సంబంధానికి దారి తీసింది అన్నారు. ఈ నేపథ్యంలో తన భర్త ఆస్తి, తనకు దక్కాలంటే అతన్ని చంపాలని, ప్రియుడు వెంకటేశ్వర్లు ను కోరిందన్నారు. దాంతో వెంకటేశ్వర్లు, కాసిం అనే వ్యక్తితో కలిసి 18 వ తేదీన ఇంటి నుండి గోవిందరాజులను తీసుకొని వెళ్లి ,మద్యం తాపిచ్చి ఆటోరాడ్ గొంతుకు కట్టి బిగించి చంపి వేశారన్నారు. చంపిన విషయం ఆయన భార్యకు తెలిపారు అన్నారు. శవాన్ని అక్కడే వదిలిపెడితే విషయం తెలుస్తుందని ,అదే పాలకలూరుకు సమీపంలో పడవేస్తే తాగి పడి యాక్సిడెంట్ లో మరణించాడని అనుకుంటారని ,పలకలూరు వద్ద శవాన్ని పడవేశారన్నారు. తుళ్లూరు సిఐ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు పరిశీలించి నిందితుడిని,వెంకటేశ్వర్లు ప్రియురాలు అయిన గోవిందరాజు భార్యని ,మరో నిందితుడు కాసింను అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు. అలాగే హత్యకు వినియోగించిన ఆటోను, ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు .కేసు మిస్టరీని ఛేదించిన సీఐ ఇతర సిబ్బందిని అభినందించారు

## చాపలు, రొయ్యలపై ఏడు శాతం జీఎస్టీ తగ్గింప



**గుంటూరు సెప్టెంబర్ 30 లక్ష్యం ప్రతినిధి**

చేపలు, రొయ్యలపై జీఎస్టీని 12 నుండి ఐదు శాతానికి తగ్గించారని జిల్లా ఏడి కిరణ్ కుమార్ తెలిపారు. జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ టు ద్వారా రొయ్యల సాగుపై, వ్యాపారంపై ఏడు శాతం జీఎస్టీని తొలగించిందన్నారు. దాంతో రైతాంగానికి, వ్యాపారులకు, వినియోగదారులకు మేలు జరుగుతుందన్నారు. తగ్గిన జీఎస్టీని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. ఆ దిశగా తాము జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కిరణ్ కుమార్ వివరించారు. అనంతరం రొయ్యలు చాపల విక్రయదారులు మా%శ్రీ%ట్లాడారు. జిల్లా చాపలు, రొయ్యల శాఖ నుండి తమకు జీఎస్టీ తగ్గింపు విషయం తెలిసిందని ,తాము కూడా మేరకు తగ్గించి వినియోగదారులకు విక్రయిస్తామని తెలిపారు.చాపలు ,రొయ్యలు చాప నూనెలు,ఇతర పరికరాలు ,సాగు పరికరాలు పై తగ్గించిన జిఎస్టి వివరాలను పొందుపరిచిన పోస్టర్ను, కలెక్టరేట్లోని ఫెషరీస్ భవన్లో ప్రదర్శించారు.

## గుండుగోలను సింగవరం వద్ద పాదయాత్ర చేస్తున్న భవానీలకు అల్పాహారం, భోజనాలు అందజేత



**దెందులూరు, సెప్టెంబర్ 30 : (లక్ష్యం)**

16 నెంబర్ జాతీయ రహదారి గుండుగోలను సింగవరం వద్ద గుండుగొలను గ్రామానికి చెందిన దాత ఇందుకూరి లక్ష్మీపతి రాజు, వారి కుమారుడు రాము, సోమన్ వెంకటరావు ఆధ్వర్యంలో విజయవాడ ఇంద్రకీలాద్రి కి దసరా సందర్భంగా మాల ధరించి పాదయాత్రకు వెళు న్న భవానీలకు 16 రకాల అల్పాహారాలు తో పాటు భవానీలకు భోజనం, త్రాగునీరు ,మజ్జిగ అందించే కార్యక్రమాన్ని గుండుగొలను గ్రామానికి చెందిన దాత ఇందుకూరి లక్ష్మీపతి రాజు వారి కుమారుడు ఇందుకూరి రాము సోమన్ వెంకటరావులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు దాట్ల సీతారామరాజు, శ్రీనివాసరాజు, టిడిపి నాయకులు పట్నాల ప్రసాద్ బాబు. పలువురు ఉన్నారు.

## జగ్గాపురంలో భారీ దొంగతనము



**యడ్లపాడు సెప్టెంబర్ 30 లక్ష్యం న్యూస్**

మండలంలోని జగ్గాపురం గ్రామంలో దొంగతనం జరిగింది. ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన షేక్ బాజీవలి, వట్టిచెరుకూరు మండలం, కుర్నూతల అడ్డ రోడ్, 5వ మైలు వద్ద చిన్న దుకాణం నడుపుతున్నాడని 28, 29 తేదీల మధ్య ఆయన ఇంటిలో లేని సమయంలో, గుర్తు తెలియని దొంగలు ఆయన ఇంటి తాళాలను బద్దలు కొట్టి దొంగతనం చేశారని, ఇంటికి తిరిగి వచ్చిన ఫిర్యాదుదారు తాళాలు బద్దలై, తలుపులు తెరిచి ఉన్నట్లు గమనించి, ఇంటిలోనికి వెళ్లి బంగారం, వెండి మరియు డబ్బులు, ఉన్న బీరువా దగ్గరికి వెళ్లి చూడగా అందులోని 130 గ్రాముల బంగారం, 20 గ్రాముల వెండి, మరియు 6000 రూపాయల నగదు దొంగిలించబడినట్లుపోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై బాజీవలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు.

## అటవీ శాఖలో విధుల నిర్వహణ కత్తి మీద సాము




**గుంటూరు సెప్టెంబర్ 30 లక్ష్యం ప్రతినిధి**

అటవీ శాఖలో ఉద్యోగం, విధి నిర్వహణ సాహూసేపేతమైన వని జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ హేమ నాగశ్రీ అన్నారు. మంగళవారం ఫారెస్ట్ కార్యాలయంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ .గంపల సీతారామాంజనేయులు ఉద్యోగ విరమణ సభ జరిగింది. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడారు. అటవీ శాఖలో ఉద్యోగం సాహసంతో కూడుకున్నదన్నారు. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించిన ఘనత సీతారామాంజనేయులు దేనిని ఆమె అన్నారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడారు. తన ఎదురు నిర్వహణలో సహకరించినఉన్నతాధికారులకుసహచర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తన 30 ఏళ్ల సర్వీసులో ఎన్నో ఆటుపోట్లను ధైర్యంగా ఎదుర్కొన్నానని గుర్తు చేశారు. ప్రస్తుతం శేష జీవితం సమాజానికి, కుటుంబానికి అంకితం అని సీతారామాంజనేయులు అన్నారు. తన ఉన్నతికి ,సజావుగా విధుల నిర్వహణకు సహకరించిన డిపార్ట్మెంట్ వారికి, కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీతారామాంజనేయులును కుటుంబీకులు, బంధుమిత్రులు, ఫారెస్ట్ శాఖ ఉన్నతాధికారులు ఘనంగా సత్కరించారు. ఆయన నిజాయితీ నిబద్ధతను కొనియాడారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు బంధుమిత్రులకు తోటి సిబ్బందికి ఉన్నత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు తన శేష జీవితం సమాజ కుటుంబ సేవకు అంకితమని ప్రకటించారు అలాగే

# అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన

## 17 మెడికల్ కళాశాలలను ప్రభుత్వ పరంగానే నిర్మించాలి

- జగన్మోహన్ రెడ్డి అనుమతులు తీసుకొచ్చిన 17 మెడికల్ కాలేజీలు నిర్మించడానికి దిక్కులేదు గాని పశువులకు హాస్టల్స్ కట్టిస్తాడంట
- ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ప్రభుత్వ సొమ్మును ప్రైవేటు వ్యక్తులకు ఎలా అమ్ముకుంటావు
- చంద్రబాబు నాయుడు పై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ విరుచుకుపడిన పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





**నరసరావుపేట సెప్టెంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణ వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రం అందజేసే కార్యక్రమంలో భాగంగా స్థానిక గడియార స్తంభం ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా అధ్యక్షులు కొమ్మూరు చంద్రశేఖర రావు, మరియు ఎస్సీ సోదరులు వినతిపత్రం అందజేసే కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టిన 17 మెడికల్ కళాశాలలు కూడా చంద్రబాబు నాయుడు తన అనుచరులకు ధారాదత్తం చేసే కార్యక్రమం చేస్తున్నాడని, ఈ రాష్ట్రంలో ఎంతోమంది పేదవాళ్ళు ఉన్నారని, వారు తమ పిల్లల్ని డాక్టర్లుగా చేయాలని కలలుగన్నారని, అటువంటి పేదవారి కలలను చిద్రం చేస్తూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తన అనుచరుల అమ్ముకుంటున్నాడని, ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఒక విద్యార్థి చదువుకోవాలంటే కోటి రూపాయల నుంచి రెండు కోట్ల రూపాయలు ఖర్చవుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీట్లు లేక మెడికల్ కళాశాలలు లేక ఇతర దేశాలకు ,ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్ర విద్యార్థులు తరలి వెళ్తున్నారని, మన రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఏర్పాటు అయితే కేవలం 30 నుంచి 40 లక్షల రూపాయల లోపు తమ పిల్లల్ని డాక్టర్లుగా చదివించుకోవచ్చని ప్రతి పేద ఆశపడుతున్నాడని ,ఈ పేద తల్లిదండ్రుల కలను సాకారం చేయడానికి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 17 మెడికల్ కళాశాలలను ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొచ్చి, సుమారు 8500 కోట్లు ఖర్చుపెట్టి మెడికల్ కళాశాలలో ప్రారంభించే కార్యక్రమం చేశారని ,దీంట్లో ఐదు మెడికల్ కళాశాల ఇప్పటికే ప్రారంభం చేశారని, ఇంకొక ఐదు కళాశాలలు పూర్తి కావాల్సిన దశలో ఉన్నాయని, ఈ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే మాకు మెడికల్ కళాశాల సీట్లు వద్దని కేంద్రానికి లేఖ రాశారని ఇది చాలా దుర్మార్గమైన విషయం అని ,అంతే కాకుండా మిగిలిన మెడికల్ కళాశాలలు కూడా ప్రైవేటు వ్యక్తులకి ,తన అనుచరులకి కోట్ల రూపాయలు లంచాలు తీసుకొని అమ్ముకోవడానికి సిద్ధపడ్డారని ,ఈ రకమైన ప్రభుత్వ చర్యలను ప్రజలు వ్యతిరేకించాలని ,దీనిపైన ప్రజలందరూ రోడ్డు ఎక్కాలని పిలుపునిస్తున్నామని తెలియజేశారు. చంద్రబాబు నాయుడూ... నీవు అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడలో ఆర్టీసీ స్థలాన్ని 400 కోట్లకు, విశాఖపట్నంలో ఎకరం 99 పైసలకి కోట్ల రూపాయలు లంచాలుగా తీసుకొని అమ్ముకున్నవా లేదా? అని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేస్తుంటే ఎందుకు మాట్లాడవు? అని సూటిగా ప్రశ్నించారు ఈ రాష్ట్ర రాజధానిని సింగపూర్ కు అమ్మాలని చూసావు వారు దండం పెట్టి మాకొద్దని చెప్పారని, ఇప్పుడు ప్రైవేట్ కళాశాల మీద పడ్డావు ఈ కళాశాలల్ని అమ్ముకోవడానికి పథకాలు వేస్తున్నామని ,ప్రతి మెడికల్ కళాశాలలో 100 సీట్లు ఉంటే 50 సీట్లు ప్రైవేటుగా అమ్ముకోవడానికి సిద్ధపడ్డావని, ఒక్కొక్క సీటు రెండు కోట్లకు అమ్ముకున్న 15 మెడికల్ కళాశాలలకు సుమారు 1500 కోట్లు దండుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నావని ఇది దుర్మార్గమని తెలియజేశారు. మీ ఇంట్లో స్థలం ,నీ తోట స్థలాన్ని అమ్ముకో ఇది ప్రజల సొమ్ము. ప్రభుత్వ భూమి ఒక్కొక్క కాలేజీకి 60 నుంచి 100 ఎకరాలు సేకరించి ప్రజల సొమ్ముతో ప్రభుత్వం నిర్మాణం చేయించిన కళాశాలలు వీటిని అమ్మటానికి నువ్వెవరు నీకేం అధికారం ఉంది ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ప్రభుత్వ ఆస్తుల్ని అమ్ముకుంటావా అని సూటిగా ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో తిరిగి మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ,వచ్చిన వెంటనే నీవు ప్రైవేటీకరణ చేస్తున్న మెడికల్ కళాశాలను తిరిగి ప్రభుత్వం పరం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. 2500 కోట్లతో రాజధానీలో ఐకాన్ బ్రిడ్జి కడతానన్నావు దానివల్ల ఎవరికి ప్రయోజనం కేవలం 5000 కోట్లతో మెడికల్ కళాశాలలను పూర్తి చేయొచ్చు. ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నావు ఎంతసేపటికి రాజధాని కడతాను ,కడతానని అబద్ధాలు చెబుతున్నావు. రాజధానిలో నీళ్లు తోడిపోసుకోవడానికే సమయం సరిపోవటం లేదు ఇక రాజధాని కట్టే టైం ఎక్కడ ఉంది చంద్రబాబూ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్మోహన్ రెడ్డి తన పరిపాలన కాలంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ఆయన స్ఫూర్తితో పరిపాలన కొనసాగించారు .అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఏదైతే జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టారో ,వాటిని ప్రభుత్వ పరంగానే కొనసాగించాలని చంద్రబాబు నాయుడు ని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు . వినుకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ నీవు పరిపాలనకు వచ్చిన తర్వాత హెల్త్ సెంటర్లలో, హాస్పిటల్స్ లో మందులు కూడా అమ్ముకున్నావు, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన నీవు ఒక్క మెడికల్ కాలేజ్ అయినా రాష్ట్రానికి తీసుకొచ్చావా జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన 17 మెడికల్ కోసం ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన విషయం అని, ప్రతి పేదవాడు నిన్ను ద్వేషిస్తున్నాడని ఈ దుర్మార్గమైన ఆలోచనలు నీవు వెనక్కి తీసుకోకపోతే నీకు పుట్టగతులు ఉండవని బ్రహ్మనాయుడు హెచ్చరించారు పవన్ కళ్యాణ్ నేను పేద వర్గాల కోసం పార్టీ పెట్టాను అధికారంలోకి వచ్చాను అని చెప్తున్నావు, ఈ పేద వర్గాల కోసం 17 మెడికల్ కళాశాలలు జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తే చంద్రబాబు నాయుడు వాటిని అమ్ముకుంటున్నాడు. నీవు పేదల తరపున ఎందుకు మాట్లాడవు? పేదవాడి కోసం ఒక్క మాట మాట్లాడే ధైర్యం కూడా నీకు లేదా అని పవన్ కళ్యాణ్ ని సూటిగా ప్రశ్నించారు .ఎస్సీ సెల్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మూరు చంద్రశేఖర రావు మాట్లాడుతూ దళితులు పేద వర్గాల కోసం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన 17 మెడికల్ కళాశాలలను చంద్రబాబు నాయుడు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడం దారుణమైన విషయం అని దళితులకు వైద్య విద్యను దూరం చేస్తే చూస్తూ ఊరుకోమని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సి నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు









**తెనాలి సెప్టెంబర్30(లక్ష్యంన్యూస్)**

స్థానిక బోస్ రోడ్డు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం వాసవి అమ్మవారు, శ్రీ మహా దుర్గా దేవి రూపంలోనూ శ్రీ రాజరాజేశ్వరి దేవి శ్రీ చండికా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు, దేసు శ్రీనివాసరావులు దర్శించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఉదయం విశేష పూజలు అర్చనలు అభిషేకాలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఈ నేపథ్యంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు. స్థానికజి దేవి చౌక్ లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానంలో 94వ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ మహా కాళీ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు బాల పూజ జరుగుతుందని మధ్యాహ్నం ఒంటిగంటకి శ్రీ చక్ర అర్చన, ఏడు గంటలకి తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని చెప్పారు. ప్రతిరోజు అమ్మవారిని దర్శించి, అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని అన్నారు. స్థానిక శివాజీ చౌక్ లోని శ్రీ కాళీమాత ఆలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాలు తొలి రోజు నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మడి రమేష్ నేతృత్వంలో దసరా నవరాత్ర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. 32 సంవత్సరాలుగా శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.ఆలయం వద్ద ప్రతిరోజు నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరిస్తున్నాయి.స్థానిక రజక పార్కు వద్ద గల శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రాచీన పుట్ట వద్ద శ్రీ కామాక్షమ్మ అమ్మవారి దేవస్థానం నందు 66వ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం అమ్మవారు శ్రీ మహా దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపకుల వంశీకులు దావులూరి ఫణీంద్ర వరకుమార్ ధర్మకర్త దావులూరి పద్మావతి, వేద పండితులు ప్రతాపగిరి ప్రదీప్ కుమార శాస్త్రి ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చనలను భక్తులు స్వయంగా చేసుకోవచ్చని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట




**గుంటూరు సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్)::**

గుంటూరు, సెప్టెంబర్ 30 : జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట లభించిందని శాసన సభ్యులు టి. శ్రావణ్ కుమార్ అన్నారు. సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా తుళ్లూరులో స్థానిక మండల అధికారులు, జిఎస్టి అధికారులు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పాల్గొన్నారు. జి.ఎస్.టి తగ్గింపుతో అన్ని వర్గాలకు గొప్ప ఊరట లభించిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి కనీసం 2 వేల నుండి పది వేల రూపాయల వరకు ప్రతి నెల ఆదావుతుందన్నారు. నిత్యావసర వస్తువులు, ఆహారం, మందులు, విద్యా, స్టేషనరీ, బట్టలు, క్రీడా వస్తువులు, మహిళలు, పిల్లలు, రవాణా అంశాలకు సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఉపాధిహామీ కూలీలు, మత్స్యకారులు, ఆక్వా రైతులు, ట్రేడింగ్ ఎంస్ఎంఇలు, నేత, హస్త కళాకారులు, పేపరు - ఫ్యాకేజింగ్, సెలూన్లు, స్పా, యోగా కేంద్రాలు, జిమ్, టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి, మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాంకేతికకు సంబంధించిన విద్య, జీవితబీమా, ఆరోగ్య బీమా, ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్పు, ఇ-కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ, కనస్ట్రక్షన్ మెటీరియల్, టూరిజం - హాస్పిటాలిటీ, టాన్సుపోర్టు, లాజిస్టిక్స్, బొమ్మలు, స్పోర్ట్సు గూడ్స్, రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్, మాన్యూఫ్యాక్చరింగ్ రంగాల్లో జి.ఎస్.టి తగ్గుదల ఉందన్నారు. జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్య కుటుంబాలకు అత్యంత ప్రయోజనం కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 స్లాబ్ లుగా ఉన్న జి.ఎస్.టిని రెండు స్లాబ్ లుగా తగ్గించిందని చెప్పారు. జి.ఎస్.టి తగ్గింపు వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరుస్తుందన్నారు. చేనేత కళా రంగంలో ఉన్నవారికి ఇది అత్యంత ప్రయోజనకరంగా ఉందని వారికి కేవలం జీరో శాతంతో జి.ఎస్.టి ఉంటుందన్నారు. పుస్తకాలు, స్టేషనరీ, ఇన్సూరెన్స్, వ్యవసాయ పరికరాలు, ఆరోగ్య సంబంధిత సామాగ్రి, తదితర అనేక అశాలపై అతి తక్కువ జి.ఎస్.టి ఉందన్నారు. వాహనాలు ఎలక్ట్రానిక్ గూడ్స్ పైన ధరలు తగ్గడం జరిగిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి నెలకు 2 వేల నుండి 10 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. దుకాణాలకు స్వయంగా వెళ్లి దుకాణదారులతో ముఖాముఖి మాట్లాడారు. జిఎస్టి తగ్గింపు వలన ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం చేసిన తగ్గింపును ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్.టి అధికారులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ పరిశీలన, స్వీయ అభివృద్ధికి ప్రతీక!

**చేబ్రోలు సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్)::**

**- కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్**

**- ప్రతి కదలికలో అప్రమత్తత అవసరం : ఏపీ నుంచి మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ లంకా రవి**

**- విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా కొనసాగుతున్న 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు**

**- నేటితో ముగియనున్న 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు**

చదరంగం అనేది స్వీయపరిశీలన, స్వీయ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" ఘనంగా కొనసాగుతున్నాయి. పదో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముందుగా ఒక ఎత్తు వేసి ఆటను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ చదరంగం ఆడటం వల్ల మన మెదడును పదును పెట్టుకోవడంతో పాటు సమస్య పరిష్కారంలో తక్షణ నిర్ణయాలు తీసుకోవడం, ముందుగానే ప్రత్యర్థి ఆలోచనలను అంచనా వేయడం, అనుకోని పరిస్థితుల్లో ప్రశాంతంగా ఆలోచించడం వంటి గుణాలు మనలో పెరుగుతాయన్నారు. ఈ ఆట మనకు 'ఒక కదలికకు పది ఫలితాలు' అనే దృక్పథాన్ని నేర్పుతుందన్నారు. మనకు మనమే సవాలు విసరుకోవడం, ప్రతిదాన్ని కొత్త కోణంలో చూడటం, ఎప్పటికప్పుడు మెరుగవ్వడం....ఈ ఆటలో నిజమైన విజయానికి మార్గమన్నారు. అందుకే చదరంగాన్ని బ్రెయిన్ గేమ్ అని కూడా అంటారని పేర్కొన్నారు. చదరంగం ఆటకు ప్రత్యేకత ఏమిటంటే, ఎవరితోనూ పోల్చుకునే అవసరం లేదు. ప్రతి ఆటగాడు తనకంటూ ప్రత్యేకమైన శైలి, తనదైన ఆలోచన విధానం కలిగి ఉంటాడని తెలియజేసారు. "ఎవరితో పోల్చుకోవాల్సిన అవసరం లేదు, కానీ మనలోని ప్రతిభను పదును పెట్టుకోవాలి" ఇదే చదరంగం ఇచ్చే అసలు సందేశమన్నారు. ఈ ఆటలో నిజమైన విజయమంటే ప్రత్యర్థిని ఓడించడం మాత్రమే కాదని, మనలోని ఆలోచనా శక్తిని పెంచుకోవడమేనని అభిప్రాయపడ్డారు. చదరంగ బోర్డు ఒక ఆలోచనల రంగస్థలం, ప్రతి కదలిక ఒక సవాలు, ప్రతి నడక ఒక పాఠమన్నారు. చదరంగం ఆడినవారు ఏ రంగంలోనైనా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడంలో, ప్రతికూలతలను ఎదుర్కొనే ధైర్యంలో, కొత్త మార్గాలు అన్వేషించే తత్వంలో ముందుంటారని పేర్కొన్నారు. ఇలాంటి విలువైన ఆటను చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ నేర్చుకోవాలన్నారు. మన మెదడును పదును పెట్టే చదరంగం మన రోజువారీ జీవితంలో కొత్త వెలుగులు నింపగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.



కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ – ఏపీ నుంచి మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ లంకా రవి

### ప్రతి కదలికలో అప్రమత్తత అవసరం : ఏపీ నుంచి మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ లంకా రవి

చదరంగం అనేది ఒక మేథో క్రీడ మాత్రమే కాకుండా, అనేక గుణాలను, అనేక నైపుణ్యాలను నేర్పే వేదికని ఏపీ నుంచి మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ లంకా రవి అన్నారు. ఇందులో అన్ని విషయాలపై దృష్టి కేంద్రీకరించడం, ఏకాగ్రతను పెంచుకోవడం అత్యంత అవసరమన్నారు. ఒక్క తప్పిదం చేసినా ఆట ఫలితంపై ప్రభావం చూపుతుంది కాబట్టి.. ఆటగాడు ప్రతి కదలికలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. చదరంగం ఆడటం వలన వ్యూహాత్మక ఆలోచన, సహనం, శీఘ్ర నిర్ణయ సామర్థ్యం, సమస్యల పరిష్కార నైపుణ్యం వంటి లక్షణాలు ఆటగాడిలో సహజంగానే పెరుగుతాయన్నారు. ఈసారి జరుగుతున్న టోర్నమెంట్‌లో ఆటగాళ్లకు ఒక గొప్ప అవకాశమని, టాప్ సీడ్స్‌తో ఆడే అవకాశం వారికి దక్కడం చాలా గొప్ప విషయంగా చెప్పాలన్నారు. వారిని ఎదుర్కోవడం అంటే కేవలం ఆట ఆడటం మాత్రమే కాదు, వారి వ్యూహాలను నేర్చుకోవడం, అనుభవాన్ని సంపాదించడం, తమ ఆలోచనలకు కొత్త కోణాలు తెచ్చుకోవడమని అభిప్రాయపడ్డారు. టాప్ సీడ్స్‌ను ఎదుర్కొనే ఈ అవకాశం ఆటగాళ్ల కెరీర్‌లో ఒక మలుపుగా మారుతుందన్నారు. వారితో పోటీ పడటం ద్వారా, ఆటగాళ్లు తమ ప్రతిభను పరీక్షించుకోవచ్చు. అదే సమయంలో, "వారినుంచి నేర్చుకోవడం కూడా ఒక గెలుపు" అనే అనుభవాన్ని పొందవచ్చునని తెలియజేసారు. చదరంగం ఒక ఆట మాత్రమే కాదు, అది ఒక జీవన పాఠమని, ఏ ఆటగాడికైనా ఇలాంటి వేదికలు మహా అవకాశాలు, ఎందుకంటే ఇవే భవిష్యత్తులో మిమ్మల్ని ఉన్నత స్థాయిలకు తీసుకెళ్లే మెట్లు అని వెల్లడించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు "ఇంకా నేర్చుకోవాలి" అనే తపన ఉండాలన్నారు. ప్రతి గేమ్ ఒక కొత్త అనుభవం, ప్రతి తప్పు ఒక కొత్త పాఠమని, క్రీడాకారులు ఎప్పుడూ సంతృప్తి చెందకుండా, మరింత నేర్చుకోవాలనే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటున్న వివిధ రాష్ట్రాలు, ఇతర బోర్డులకు చెందిన క్రీడాకారులతో ఫోటోలు దిగారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

### 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ - రౌండ్ 9 ఫలితాలు

గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ వేదికగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ తొమ్మిదో రౌండ్‌లో సంచలనాలు చోటుచేసుకున్నాయి. ముగ్గురు గ్రాండ్‌మాస్టర్లు, మాజీ జాతీయ చాంపియన్లు అంతా ఇంటర్నేషనల్ మాస్టర్ల చేతిలో ఓటమిపాలయ్యారు.

పీఎస్‌పీబీకి చెందిన జీఎం సశికిరణ్ కృష్ణన్ గెలుపు అవకాశాన్ని కోల్పోయినా 7.5 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. తమిళనాడుకు చెందిన జీఎం ఇనియన్ పి.ఏ., కేరళకు చెందిన ఐఎం గౌతమ్ కృష్ణ హెచ్. లు కూడా అతనితో సమంగా లీడ్‌లో చేరారు. ఇంకా రెండు రౌండ్లు మిగిలి ఉండటంతో టైటిల్ పోరు రసవత్తరంగా, ఉత్కంఠభరితంగా మారింది.

పీఎస్‌పీబీకి చెందిన టాప్ జీఎంలు సూర్యశేఖర్ గాంగూలీ, అభిజీత్ గుప్తా, ఎస్.పీ. సేతురామన్ వరుసగా గోవా ఐఎం రిత్విజ్ పరాబ్, కేరళ ఐఎం గౌతమ్ కృష్ణ, తమిళనాడు ఐఎం మనిష్ ఆంటో క్రిస్టియానో చేతిలో ఓడిపోయారు.

గియోకో పియానో గేమ్‌లో రిత్విజ్ పరాబ్, ఆరు సార్లు జాతీయ విజేత అయిన గాంగూలీపై అద్భుత విజయం సాధించాడు. రెండు పావులు కోల్పోయిన గాంగూలీ, చివరికి రిత్విజ్ క్వీన్ సాక్రిఫైస్ తో రెండో ర్యాంక్‌లో రెండు రూక్‌ల దాడి ఎదుర్కొని, 47 మూవ్‌లలో ఓడిపోయాడు.

క్వీన్స్ ఇండియన్ డిఫెన్స్ – కాస్పరోవ్ వెరీయేషన్ లో గౌతమ్ కృష్ణ, అభిజీత్ గుప్తాను ఎండ్‌గేమ్‌లో ఓడించాడు. ఒక చిన్న తప్పిదంతో అదనపు పావు సంపాదించిన గౌతమ్, కింగ్‌ను ప్రత్యర్థి క్యాంప్‌లోకి నడిపి, చివరికి అభిజీత్ క్వీన్ వదులుకోవాల్సి వచ్చింది.

టాప్ బోర్డులో జీఎం సశికిరణ్ – ఐఎం ఎలెక్ట్ అయుష్ శర్మ పోరు డ్రాగా ముగిసింది. చెక్‌మేట్ చేసే అవకాశం ఉన్నా సశి చేసిన చిన్న తప్పుతో స్థితి మారిపోయి డ్రాకు ఒప్పుకోవాల్సి వచ్చింది.

తమిళనాడు ఐఎం మనిష్ ఆంటో క్రిస్టియానో, పీఎస్‌పీబీ జీఎం సేతురామన్ ఆశలను పగలగొట్టాడు. వరుస తప్పిదాలతో సేతు తన పీస్‌లు కోల్పోగా, మనిష్ మూడు పీస్‌ల ఆధిక్యంతో ఘన విజయం సాధించాడు.

సిసిలియన్ డిఫెన్స్‌లోని నైడార్ఫ్ వెరీయేషన్ లో రైల్వేస్ ఐఎం ఉత్సబ్ చటర్జీ – తెలంగాణ ఐఎం ఎలెక్ట్ విగ్నేశ్ అద్వైత్ వేముల మధ్య ఉత్కంఠభరిత పోరు సాగి, చివరికి విగ్నేశ్ గెలిచాడు.

### ముఖ్య ఫలితాలు - 9వ రౌండ్

అయుష్ శర్మ (రైల్వేస్) 7 – డ్రా – సశికిరణ్ కృష్ణన్ (పీఎస్‌పీబీ) 7½

అభిజీత్ గుప్తా (పీఎస్‌పీబీ) 7 – ఓటమి – గౌతమ్ కృష్ణ (కేరళ) 7½

ఇనియన్ పి.ఏ. (తమిళనాడు) 7½ – విజయం – దీపన్ చక్రవర్తి (రైల్వేస్) 6½

రిత్విజ్ పరాబ్ (గోవా) 7 – విజయం – సూర్యశేఖర్ గాంగూలీ (పీఎస్‌పీబీ) 6

సేతురామన్ ఎస్.పీ. (పీఎస్‌పీబీ) 6 – ఓటమి – మనిష్ ఆంటో క్రిస్టియానో (తమిళనాడు) 7

విగ్నేశ్ అద్వైత్ వేముల (తెలంగాణ) 7 – విజయం – ఉత్సబ్ చటర్జీ (రైల్వేస్) 6

రవి తేజ ఎస్. (ఆంధ్రప్రదేశ్) 7 – విజయం – రామకృష్ణ జె. (తెలంగాణ) 6

లలిత్ బాబు ఎం.ఆర్. (ఆంధ్రప్రదేశ్) 6 – విజయం – జోయెల్ పాల్ గంటి (ఆంధ్రప్రదేశ్) 6

జైన్ కాశిష్ మనోజ్ (మహారాష్ట్ర) 7 – విజయం – శ్రేయాస్ సింగ్ (యూపీ) 6

# బహదురుపల్లి లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 ( లక్ష్యం ప్రతినిధి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి దుర్గ మాత ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు దేవి ఆశీస్సులతో ,ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ప్రసాదించాలని ప్రార్థించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి %"% దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బండ నర్సింహా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణు కుమార్, కుమార్ యాదవ్, సాధు యాదవ్, శ్రవణ్ కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వింత ఆకారంలో పాములు, విష పురుగులు



**కొల్లిపర సెప్టెంబర్ 30 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని బొమ్ముువానిపాలెంలో మంగళవారం మధ్యాహ్నం వింత ఆకారంలో వున్న పాములు ఊరిలోకి రావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలోని పొలాల్లోకి వరద నీరు చేరటంతో విష సర్పాలు గ్రామాల్లోకి వస్తున్నాయి అని గ్రామస్తులు తెలిపారు. అయితే ఈ పాములకు రెండు వైపులా తలకాయలు ఉన్నాయని, ఇలాంటి పాములను తాము ఎప్పుడూ చూడలేదని స్థానికులు చెబుతున్నారు. వాటిని గోను సంచిలో బంధించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. కృష్ణా నదిలో వరద నీరు ఎక్కువగా వస్తునందు వల్ల ఇలాంటి విష సర్పాలు, ఇంకా ప్రమాదకరమైన విష పూరిత పురుగులు అనేకం వస్తూ ఉంటాయని లంక గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం వేళల్లో చేతిలో టార్చ్ లైటులుతోనే ఆరు బయటకి వెళ్ళాలని, చీకటిగా ఉన్న ప్రదేశాల్లో తిరగవద్దని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

# దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజల్లో రాష్ట్ర యువ నాయుకులు - బొంగునూరి కిషోర్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 ( లక్ష్యం ప్రతినిధి )**

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఆయన 128, డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, బహదూర్‌పల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి అర్చనలు చేసి, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభించాలని ఆకాంక్షించారు.ప్రతి మండపంలో స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనగా, బొంగునూరి కిషోర్ రెడ్డి వారితో కలసి భక్తిశ్రద్ధలతో దర్శనాలు చేశారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తి ఇచ్చే పండుగ. అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ సందర్భనలో కావాలి గణేష్ బీ నరసింహ రెడ్డి ప్రేమ్ కుమార్ ,సాదు యాదవ్, కుమార్ యాదవ్, ప్రుధ్వీ బీ శ్రీశైలం యాదవ్ బీ గజ్జ జగన్ ముదిరాజ్ బీ మహేష్ కాంగ్రెస్ స్థానిక నాయకులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# అధికారమంటే ప్రజలకు సేవ చేయడమని నిరూపించిన నాయకుడు చంద్రబాబు ప్రత్తిపాటి

**- ప్రభుత్వ ఖజానా కంటే ప్రజాహితం.. సంతోషమే తనకు ముఖ్యమని చాటి చెబుతున్న నాయకుడు మన ముఖ్యమంత్రి.**

**- జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని, ట్రూ డౌన్ ఛార్జీల మొత్తాన్ని ప్రజలకే అందివ్వడం నూతన చరిత్రనే చెప్పాలి**

**చిలకలూరిపేట సెప్టెంబర్ 30 లక్ష్యంన్యూస్**

అధికారమంటే అవినీతి.. అప్పనంగా దోచుకోవడం.. వ్యవస్థలను నిర్వీర్యం చేయడం.. ఎదిరించిన వారిని హింసించడమే అన్నట్టుగా సాగిన జగన్ దుర్మార్గపు పాలనకు.... పరిపాలనంటే ప్రజాహితం.. వారి సంతోషం.. సంక్షేమమనే దిశగా, పాలకుల ప్రతి ఆలోచనా ప్రజలకు మేలుచేసే దిశగా ఉండాలన్న సమున్నత లక్ష్యంతో సాగుతున్న కూటమిపాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రభుత్వం సాగిస్తున్న అభివృద్ధి సంక్షేమ సమపాళ్ల పాలనలో నిత్యం ప్రజలకు పండగే అనడానికి కూటమిప్రభుత్వ తాజా నిర్ణయాలు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆలోచనాత్మక విధానాలే నిదర్శనం.

### ప్రజల ముక్కుపిండి విద్యుత్ ఛార్జీలు వసూలుచేసిన గత పాలకులకు భిన్నంగా ప్రజలకే తిరిగిస్తున్న నేటి పాలకుల ఆలోచన సదా ప్రశంసనీయం



జగన్ అవినీతికి పూర్తిగా కుదేలైన రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కేవలం 15 నెలల్లోనే గాడిలో పెట్టి, విద్యుత్ తయారీ, సరఫరాలో తలెత్తే నష్టాలను అధిగమించి, పంపిణీ సంస్థలపై పడిన భారాన్ని తగ్గించడం సామాన్య విషయం కాదు. ట్రూ అప్ లకే పరిమితమైన గత పాలకుల చర్యలతో విద్యుత్ భారాలతో అల్లాడిపోయిన రాష్ట్ర ప్రజానీకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ట్రూ డౌన్ ను పరిచయం చేయడం ఆయన పనితీరుకు నిదర్శనమనే చెప్పాలి. విద్యుత్ కొనుగోళ్లలో ఆదా అయిన రూ.1000కోట్లను (రూ.923.55కోట్లు) నేరుగా ప్రజలకే అందించేలా ఆయన తీసుకున్న నిర్ణయం సదా ప్రశంసనీయం. ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేసిన గత పాలకులకు భిన్నంగా ప్రజలకే తిరిగివ్వాలనే నేటి పాలకుల ఆలోచనా విధానం గురించి ఎంతచెప్పినా తక్కువే. మొన్నటికి మొన్న జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల రాష్ట్రానికి కలిగే రూ.8వేల కోట్ల ప్రయోజనాన్ని, నేరుగా ప్రజలకే అందించిన చంద్రబాబు... తాజాగా మరో వెయ్యికోట్ల లబ్ధిని ట్రూ డౌన్ రూపంలో వారికే అందివ్వడం చరిత్రలో నిచిపోయే అంశం. తన పాలనలో జగన్ ప్రజలపై రూ.32వేలకోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపాడు. పీపీఏల రద్దు మొదలు అనాలోచిత నిర్ణయాలతో ఏపీ విద్యుత్ రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసి 11 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, అదనంగా ట్రూ అప్, ఇంధర సర్దుబాటు ఛార్జీల పేరుతో పట్టపగలే వినియోగదారులకు చుక్కలు చూపించాడు.

### రాష్ట్ర ఖజానా కంటే ప్రజల సంతోషమే కూటమిప్రభుత్వానికి ముఖ్యం

సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ తోపాటు.. ట్రూ డౌన్ ఛార్జీల రాయితీ అందివ్వడంతో పాటు 50 గజాల్లో నిర్మించే ఇంటినిర్మాణ అనుమతి ఫీజును కేవలం రూపాయిగా నిర్ణయించడం మరో విశేషం. పట్టణాలు, నగర పంచాయతీల్లో ఇళ్లు నిర్మించుకునే పేద, మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగడే నిర్ణయం. దీనివల్ల ఖజానాకు జమయ్యే రూ.4వేలకోట్లను కూడా కాదనుకొని ప్రభుత్వం ప్రజల సంతోషానికే ప్రాధాన్యతనిచ్చింది. ఈ విధంగా ప్రజలకు మేలు చేసే నిర్ణయాల అమలుతో అధికారమంటే పెత్తనంకాదని, ప్రజలకు సేవచేయడమని కూటమిప్రభుత్వం నిరూపించింది... ఇకపైనా ఇదే ఒరవడి కొనసాగిస్తుంది." అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలియచేశారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన ఎచ్ఎంటి ఎచ్ బి ఎస్ డైరెక్టర్స్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 ( లక్ష్యం ప్రతినిధి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని మంగళవారం తన నివాసం వద్ద ఎచ్ఎంటి హౌసింగ్ బిల్డింగ్ డైరెక్టర్స్ గా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు..అనంతరం ఎచ్ఎంటి యూనియన్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కారించి.. పుష్పగుచం అందజేశారు..ఈ కార్యక్రమంలో ఎచ్ బి ఎస్ జనరల్ సెక్రెటరీ పండరి, వైస్ ప్రెసిడెంట్ టి వి సత్యనారాయణ, తులసీదాస్, శ్రీశైలం, కామేశ్వర స్వామి, వెంకన్న, మరియు హెచ్ఎంటి యూనియన్ లీడర్స్ అసోసియేషన్ జిఎస్ శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం, కేశవ్, లక్ష్మణ్ జి, శ్రీహరి, శ్రీనివాస్ నాయక్, నరసింహ చారి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు



# పండుగ సందర్భంగా ఆశా వర్కర్లకు, పూజారులకు దుస్తులు పంపిణీ చేసిన యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



**పటాన్చెరువు సెప్టెంబర్ 30 ( లక్ష్యం ప్రతినిధి )**

పటాన్చెరువు డివిజన్ పరిధిలో నిత్యం క్షమిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు, అలాగే భక్తుడికి దేవుడికి మధ్య వారధిగా నిలుస్తూ నిరంతరం సేవలందిస్తున్న పూజారులకు దసరా పండుగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎం డి అర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి ప్రిథ్వీరాజ్ . ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ "గర్భిణీ స్త్రీల పౌష్టికాహార లోపం లేకుండా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను ఆశా వర్కర్లు నిత్యం చేరవేస్తున్నారు. అదే విధంగా పూజారులు తమ కుటుంబంతో కలసి దేవుడి సేవలో జీవితాన్ని అంకితం చేస్తున్నారు. వీరందరికీ దసరా పండుగ సందర్భంగా కొత్త దుస్తులు అందజేయడం ఆనందంగా ఉంది" అని ప్రిథ్వీరాజ్ పేర్కొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
బుధవారం, 1-10-2025

# ప్రాజెక్టుల నిర్వాహణలోనూ అలసత్వమే

**- మడ్డువలస అదనపు ఆయికట్టు పనులు పూర్తి కాకపోవడంతో నీరు వృధాగా సముద్రం పాలు**

**- మడ్డువలస అదనపు ఆయకట్టు పనులు తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**పార్వతీపురం మన్యం జిల్లా : సెప్టెంబర్ 30 : ( లక్ష్యం న్యూస్)**

ఉత్తరాంధ్రలోని అనేక ప్రాజెక్టులను కొన్ని దశాబ్దాలుగా పూర్తి చేయలేక అవస్థలు పడుతుంటే ఇంకొక వైపు కట్టిన ప్రాజెక్టులను నిర్వహణలోనూ అలసత్వం ప్రదర్శించటం రైతులకు శాపంగా మారిందని గొర్లె శ్రీరాములనాయుడు మడ్డువలస రిజర్వాయర్ ను ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు ఈరోజు సందర్శించిన సందర్భంగా అభిప్రాయపడ్డారు, ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని వృధాగా సముద్రం పాలు చేసిన కంటే 12000 ఎకరాలకు అదనపు ఆయకట్టుకు త్వరగా నీళ్లు అందేటట్లు చేయాలని కోరారు, మన సంపద ఎంతో దుర్వినియోగం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్న ప్రాజెక్టులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎటువంటి మరమ్మతులకు గురైన తక్షణమే వాటిని గుర్తించి రిపేరు చేసి చుక్కనీరు కూడా వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు పైన ఉందని తెలియజేశారు, ఈరోజు ఏ ప్రాజెక్టు చూసిన, కాలువ చూసిన, చెరువులను చూసిన నిర్వహణ లేక పూర్తిస్థాయి ఆయికట్టుకు నీళ్ల అందించలేకపోతున్నాయని విమర్శించారు. నీటి వనరుల ప్రాధాన్యత తెలియని వాళ్ళు నాయకులుగా, అధికారులుగా ఉండటం కూడా రైతులకు శాపంగా మారిందని అన్నారు, భవిష్యత్తులో ఇదే నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావడానికి మా వంతు ప్రయత్నిస్తామని అభిప్రాయపడ్డారు

# తొమ్మిదవ కనకదుర్గాదేవి అలంకరణ



**తాడికొండ,సెప్టెంబర్30(లక్ష్యం)**

మండల కేంద్రమైన తాడికొండలోని శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం వారి భవాని క్షేత్రము తాడికొండ శివారు బడేపురం కొండ దిగువన గల క్షేత్రములో కొలువైన విజయ భవాని అమ్మవారికి జరుగుతున్న శరన్నవరాత్రోత్సవాలు భాగంగా తొమ్మిదవ రోజు మంగళవారం శ్రీ భవాని అమ్మవారిని దుర్గాష్టమి సందర్భంగా శ్రీ కనకదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.సాయంకాలం విశేష పుష్పార్చన, సహస్ర నామ కుంకుమార్చనలు జరిగాయి.ఈ కార్యక్రమంలో భవాని పీఠ వ్యవస్థాపకులు కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ,భవాని పీఠ కోశాధికారి శ్రీమతి సుభాషిణి దినేష్, కార్యదర్శి శర్వాణి బాలాజీ శర్మ,వేద పండితులు బాలాజీ శర్మ,తాడికొండ భవాని పీఠ సభ్యులు వెంకటేశ్వర్లు,పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.చివరగా తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

# జూదరులపై పై పంజా విసిరిన ఎస్ ఐ పుల్లారావు



**నాదెండ్ల సెప్టెంబర్ 30 లక్ష్యం న్యూస్**

మండల పరిధిలోనిగణపవరం గ్రామం సమీపంలో కోత ముక్క ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు నాదెండ్ల ఎస్ ఐ జి పుల్లారావు తన బృందంతో దాడి చేశారు. ఎస్ ఐ జి పుల్లారావు తెలిపిన సమాచారం మేరకు ఎడ్లపాడు నుండి తాతపూడి వరకు నూతనంగా నిర్మించిన బైపాస్ రహదారి గణపవరం గ్రామంసమీపంలో ని కావురు అండర్ పాస్ వద్ద కోత ముక్క ఆడుతుండగా దాడి చేసి పట్టుకొనివారివద్దనుండి5200/-నగదు, రెండు వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.మొత్తం 7గురు అడుతుండగా పోలీసులు వస్తున్నారని గమనించిన ముగ్గురు వ్యక్తులు పరారీ అయ్యారని తెలిపారు. నలుగురు వ్యక్తులు ను అదుపులోకి తీసుకొనినగదు స్వాదీనం చేసుకొనికేసు నమోదు చేశామని తెలిపారు.నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పుల్లారావు హెచ్చరించారు.

# ఎస్సీఆర్డబ్ల్యుఏ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు
# తెలియజేసిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 30**

నూతనంగా ఎన్నిక కాబడిన స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ (%ఎతీఝ%) కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఎంవిపీ లో గల ఇంటి వద్ద హెూం మంత్రి అనితను స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం వ ం ం ా య ద ు ఎ ు ా ం ు వ క ు ం గా కలుసుకున్నారు..అసోసియేషన్ స్థాపించి 10 ఏళ్లు కావస్తుందని ఇప్పటి వరకు అసోసియేషన్ పేరిట చేసిన వెల్ఫేర్ కార్యక్రమాలతో పాటుగా సేవా కార్యక్రమాలను అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ హెూం మంత్రికి వివరించారు.భవిష్యత్తులో ఎస్సీఆర్డబ్ల్యుఏ పేరిట మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి సభ్యులకు అండగా నిలబడాలని ఈ సందర్భంగా ఆమె నూతన కార్యవర్గానికి సూచించారు.అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గం తరపున అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ ను ఆమె దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకట సూరి అప్పారావు(శ్రీనివాసరావు), రాంబాబు(రాము), కర్రి సత్యనారాయణ (సత్య), పీ.ఎస్.సిద్ధేశ్వరరావు,సప్పిడి సంతోష్ కుమార్,బొబ్బిలి జయరాం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాదేవ రియల్ ఎస్టేట్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి పూజలు...



**మంగళగిరి సెప్టెంబర్ 39 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి అంబేద్కర్ సెంటర్లోని శ్రీ మహాదేవ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా దేవి విగ్రహ వద్ద శ్రీ దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, పలువురు టీడీపీ నాయకులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. రియల్ ఎస్టేట్ అధినేత రామ ప్రసాద్, మన్నెం కు పూలమాలవేసి అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పేరుబోయిన వెంకటేశ్వరరావు, మల్లినేని వెంకట్రావు, గోవాడ రవి, కే కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# సంగీత గురువులను సత్కరించిన ప్రజ్ఞానంద సరస్వతి



**తెనాలి సెప్టెంబర్30(లక్ష్యంన్యూస్)** గత రాత్రి శరన్నవరాత్రుల నవరాత్రుల మహెూత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రం సందర్భంగా స్థానిక చెంచు పేటలోని పద్మావతి కల్యాణ మండపంలో హైదరాబాదుకు చెందిన దివ్య సాయి ఇనిస్ట్యూట్ ఫౌండర్, సంగీత గురువు కళ్యాణి హేమలత 108 మంది శిష్య బృందంతో నిర్వహించిన సంగీత వీణా గానామృతాన్ని పట్టణ ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా స్థానిక గంగానమ్మపేటలో మంగళవారం శ్రీ విద్యాపీఠం శాలి గ్రామం మఠం ఆధ్వర్యంలో మంగళవారం పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి సంగీత గురువులైన కళ్యాణి హేమలత,వరప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యోగ కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య, పల్లె పోగు మురళి మనోహర్, సామ్రాజ్యం, ప్రభారాణి, వరలక్ష్మి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మానికి.. వైయస్ కుటుంబం ఒక సైతాన్ కుటుంబంలా తయారైంది..



**గుంటూరు సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్)::**

హిందూ ధర్మానికి.. వైయస్ కుటుంబం ఒక సైతాన్ కుటుంబంలా తయారైంది.. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్... గత రెండు మూడు రోజులుగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల.. హిందువు ధర్మంపై మాటల దాడి చేస్తుంది.. దీనిపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి నుండి ఆంధ్రప్రదేశ్లో మతమార్పిడిలు విపరీతంగా ప్రోత్సహించారు.. అప్పుడు కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి.. సోనియా గాంధీ ఆదేశాల మేరకు.. ఆంధ్రప్రదేశ్ ని క్రైస్తవ ప్రదేశంగా మార్చాలని చూశారు.. అతని మరణానంతరం.. ఆ బాధ్యత వై యస్ కుటుంబం తీసుకుంది... రాజశేఖర్ రెడ్డి అక్రమంగా సంపాదించిన డబ్బు పంపకంలో తేడా వచ్చి షర్మిల జగన్ విడిపోయి.. షర్మిల నేడు మరలా కాంగ్రెస్ పక్షాన చేరి.. స్వతంత్రం వచ్చి 75 ఏళ్ళు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారులు ఉన్నంతకాలం దళిత వర్గాల్లో మార్పు రాలేదు.. నరేంద్ర మోడీ గారు వచ్చిన తర్వాత దేశంలో దళిత వర్గాల్లో వారి అభివృద్ధిలో ఎంతో మార్పు వచ్చింది.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో దళితులు ఒక శక్తిగా ఎదిగారు.. అది జీర్ణించుకోలేక వైఎస్ కుటుంబం ముఖ్యంగా షర్మిల.. దళిత వర్గాలని ఇంకా వాళ్ల కుటుంబానికి ఓట్లు వేసే యంత్రాలుగా మార్చుకోవడం కోసం.. క్రైస్తవం పేరుతో. వంచించే ప్రకటనలు చేస్తుంది.. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎస్సీ కాలనీలో గుడులు కడతామంటే.. మీకు వచ్చిన ఇబ్బంది ఏంటి షర్మిల అని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.. దళిత కాలనీలో మౌలిక వసతులు కోసం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు %జూఎవప్త్రవ% పథకం ద్వారా.. ఎంతో అభివృద్ధి చేశారు.. ఆ జ్ఞానం పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు లేక.. ఏది తోస్తే అది మాట్లాడుతుంది.. హిందువు దేవాలయాలలో ఉన్న డబ్బులు ఎప్పుడు కూడా.. హిందూ ధర్మ ప్రచారానికి మాత్రమే వాడుతారు.. అది తెలుసుకొని మాట్లాడాలి షర్మిల.. అనే శ్రీనివాస్ హితబోధ చేశారు.. కాంగ్రెస్ పార్టీ పెద్దల దగ్గర నీ పరపతి పెంచుకోవడం కోసం.. ఆర్ఎస్ఎస్ పై హిందూ సంఘాలపై అవగాహన లేని పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే... ఆంధ్రప్రదేశ్లో నీవు మరో.. కేఏ పాల్ లాగా తయారవుతావు... ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ మొత్తం క్రైస్తవ మతం ప్రచారం పేరుతో.. నీవు నీ భర్త మీ అమ్మ.. క్రైస్తవ మత కూటాలు ఏర్పాటు చేసి.. పాటల పాడుతూ మీరు చేస్తున్న డాన్సులు చూస్తుంటే.. ప్రజలు మీ గబ్బు చూసి నవ్వుకుంటున్నారు... విదేశీ మతాన్ని వదిలి స్వదేశీ ధర్మం లోకి రావాలని.. మా దళిత కుటుంబాల అందరిని.. ఆహ్వానిస్తూ.. మీ దర్శనపు శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి.. పత్రికా ప్రకటన

# రైతు లేనిదే రాజకీయం లేదు

## ప్రతి గ్రామ పంచాయతీకి కిసాన్ మోర్చా కమిటీ ఏర్పాటు చేయాలి - చిగురుపాటి కుమార్ స్వామి

**గుంటూరు సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్)::**

గుంటూరు జిల్లా బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జోనల్ సమావేశాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి హాజరయ్యారు. సమావేశంలో కుమార్ స్వామి మాట్లాడుతూ రాబోయే కాలంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీలో కిసాన్ మోర్చా కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల, జిల్లా స్థాయిలలో బలమైన కమిటీలు ఏర్పడితేనే ప్రతి రైతు సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు.నిజంగా రైతు లేకపోతే రాజకీయమే ఉండదని పెద్దలు అన్నట్లు, రైతు కోసం పనిచేయడం తన భాగ్యంగా భావిస్తున్నానని తెలిపారు.కష్టపడి పనిచేసే రైతు నాయకులను భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల్లోకి తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఎంతో సమర్థుడైన నాయకుడిని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారని,ఆయన నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా కిసాన్ మోర్చా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకుడు కొత్తూరు సుబ్బారావు మాట్లాడుతూ చిగురుపాటి కుమార్ స్వామి అనుభవజ్ఞుడైన నాయకుడు, ఆయన నాయకత్వంలో కిసాన్ మోర్చా గ్రామ స్థాయి వరకు పటిష్టంగా ఏర్పాటవుతుందని అభిప్రాయపడ్డారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతుల సమస్యలు వినిపించేలా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బలమైన కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కమిటీల రాష్ట్ర కన్వీనర్ వై.వి. సుబ్బారావు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అనిత బిజెపి గుంటూరు జిల్లా పార్లమెంటు సంయోజకుడు భీమినేని చంద్రశేఖర్జిల్లా ప్రధాన



కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, కుమార్ గౌడ్8 జిల్లాల నుండి వచ్చిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మరియు ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.సమావేశం చివర్లో రాష్ట్ర, జిల్లా నాయకులు రైతుల సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నారు.

# తూబాటి చిన్నబ్బాయి చిత్రపటానికి నివాళు లర్పించిన మర్రి రాజశేఖర్

**నాదెండ్ల సెప్టెంబర్ 30 లక్ష్యం న్యూస్**

మండలం లోని గణపవరం గ్రామపంచాయతీవార్డు మాజీ మెంబర్ తుబాటి చిన్నబ్బాయి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ వలేటి



హిమవంతరావు , కాట్రు శ్రీనివాసరావు , మక్కపాటి నాగభూషణం, తదితరులున్నారు.

# అర్తుల ప్రాణధార వంద పడకల వైద్యం..!











**- అత్యవరస వైద్య సేవలకు కేంద్ర బిందువు..!**

**- దశాబ్దాల కల నెరవేరితే..! మాచర్లకు మహర్దశ..!**

**- చంద్రబాబు హామీతో జూలకంటి ఆశయాలకు బీజం..!**

**మాచర్ల : సెప్టెంబర్ 30 మంగళవారం ( లక్ష్యం న్యూస్)**

లక్షలాది అర్తనాధాలతో మూడు దశాబ్దాలుగా ఘోషిస్తోంది మాచర్ల ప్రభుత్వాసుపత్రి! నాలుగు నియోజకవర్గాల ప్రజలకు లైఫ్ లైన్ గా ఉన్న మాచర్ల ప్రభుత్వాసుపత్రి వంద పడకలుగా అప్ గ్రేడ్ అయితే.., అన్నీ రకాల అత్యవసర వైద్య సేవలు ఆసుపత్రిలో అందుబాటులోకి రానున్నాయి. ప్రమాద సమయాల్లో అత్యవసర వైద్య సేవలకు ఇకమీదట క్షతగాత్రులు కంఠంలో ప్రాణాలు నిలుపుకుని 150 కిలోమీటర్ దూరంలో ఉన్న గుంటూరుకు పరుగులు పెట్టాల్సిన ప్రస్తుత దుస్థితి నుంచి విముక్తి లభిస్తోంది !

**అత్యవరస వైద్య సేవలకు కేంద్ర బిందువు..!**

యాభై పడకలుగా ఉన్న మాచర్ల ప్రభుత్వాసుపత్రి 100 పడకలుగా అప్ గ్రేడ్ అయితే ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ప్రస్తుతం ఉన్న సంఖ్యకు మూడు రెట్లు అధికమవుతోంది. అలానే పెద్దపెద్ద ఆపరేషన్ దియేటర్లు, అధునాతన వైద్య పరికరాలు, ఇంటెన్సీకేర్, అడ్వాన్స్ ఆర్టిపిసియల్ ఆక్సిజన్ పరికరాలు, అతిపెద్ద రక్తపరీక్షల ల్యాబ్, అడ్వాన్స్ సిటీ స్కానింగ్, ఇతర స్కానింగ్ పరికరాలు, బ్లడ్ బ్యాంక్ వంటి అనేక వసతులతో కూడిన విభాగాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. అలానే ఆయా అన్ని విభాగాల్లో దాదాపు 25 మంది సివిల్ సర్జన్లు, 30 మంది గ్రేడ్ 2, ఇతర నర్సింగ్ స్టాఫ్, రేడియాజిస్ట్, ల్యాబ్ టెక్నిసియన్స్ ఇలా వంద నుంచి 150 మంది వైద్య సిబ్బంది ప్రజలకు సేవలు అందిస్తారు. ఈ ఆసుపత్రి మాచర్ల నియోజకవర్గంతో పాటు గురజాల, ఎర్రగొండపాలెం, మార్కాపురం.. ఇటు తెలంగాణలోని నాగార్జునసాగర్ ప్రజలకు సైతం అత్యవసర చికిత్సలు అందుతాయి..! రమారమి దాదాపు ఏడు లక్షల మందికి వైద్య సేవలు అందుతాయన్నది వైద్య నిపుణులు అంచన వేస్తున్నారు.

**దశాబ్ధాల కల నెరవేరితే.. మాచర్లకు మహార్ధశ..!**

మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి అప్ గ్రేడ్ పై అభివృద్ధి కూడా మూడిపడి ఉంది. కొన్ని రంగాలు శరవేగంగా పుంజుకుంటాయన్నది ఎమ్మెల్యే జూలకంటి విజన్. మల్టీస్పెషాలిటీని తలదన్నేలా ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి వస్తే.., ఐదు నియోజకవర్గాల పరిధిలోని లక్షాదిమంది ప్రజలు ఆసుపత్రికి తరలివస్తుంటారు. తద్వారా మాచర్ల పట్టణానికి ప్రజల రద్దీ పెరుగుతోంది. ప్రజల తాకిడి అమాంతం పెరిగితే.., వసతి, ఆహారం, వినోదం, ట్రాన్స్ పోర్ట్, క్రూడాయిల్ వంటి రంగాలకు డిమాండ్ పెరుగుతోంది. అలానే ప్రైవేటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సంఖ్యలో కూడా పెరుగుతోంది. మరోవైపు ఇక్కడ భూములకు కూడా డిమాండ్ పెరుగుతోంది. రియల్ ఎస్టేట్, కన్స్ట్రక్షన్ రంగాలు ఊపందుకుంటాయి. తద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

**చంద్రబాబు హామీతో జూలకంటి ఆశయాలకు బీజం ..!**

పల్నాడు జిల్లాలో అత్యంత వెనుకబడి ప్రాంతం, భౌగోళికంగా రాష్ట్రానికి దూరంగా విసిరేసినట్లు ఉండే మాచర్ల నియోజకవర్గాన్ని సర్వోతోముఖాభివృద్ధి అనే మంత్రంతో సంకల్ప బీజం వేశారు ఎమ్మెల్యే జూలకంటి. ఆర్ధికంగా.., సామాజీకంగా వెనుకబడిన ఈ ప్రాంత ప్రజలకు ఆరోగ్యప్రదాయినిగా 100 పడకల ప్రభుత్వాసుపత్రి నిలుస్తోందని విశ్వసించి.., ఇక్కడ వైద్యపరంగా ఉన్న అత్యవసర పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసిన ప్రతిసారి విన్నవిస్తూ వస్తున్నారు. ఈక్రమంలో ఈ మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు మాచర్ల నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడు జూలకంటి గారి విన్నపాలకు హామీ ఇచ్చారు. మాచర్ల ప్రభుత్వాసుపత్రిని వందల పడకలుగా అప్ గ్రేడ్ చేస్తానని మాట ఇచ్చారు. ఈ స్టేట్మెంట్ తో మాచర్ల నియోజకవర్గంతో పాటు పక్కనున్న నియోజకవర్గాల ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



జూలకంటి చిరంజీవి రెడ్డి,వెల్దుర్తి



వంద పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణంతో ఇక్కడ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఆరోగ్యమే కాకుండా సామాజీక,ఆర్ధిక పరిస్థితులు బాగుపడతాయి. సీఎం చంద్రబాబు గారి హామీతో మోడిబారిన బ్రతుకులకు జవసత్వాలు వచ్చినట్లుగా ఉంది. చంద్రబాబుకు, ఎమ్మెల్యే జూలకంటికి కృతజ్ఞతలు!



గుండాల శ్రీనివాస్ యాదవ్, కొప్పునూరు

ఎమ్మెల్యే జూలకంటి, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో వెనుకబడిన మాచర్ల అభివృద్ధి శరవేగంగా పుంజుకుంటుంది. వంద పడకల ప్రభుత్వాసుపత్రి అన్నీ వర్గాల ప్రజలకు ప్రాణాధారం! నిర్మాణాలు ప్రారంభమైన నాటి నుంచే అభివృద్ధి కనిపిస్తుంది! చంద్రబాబు, జూలకంటి లకు రుణపడి ఉంటం!!

# శ్రీ దుర్గా దేవి అలంకారం విశిష్టత -భక్తులను కట్టిపడేస్తున్న దివ్య శోభ

**ఇంద్రకీలాద్రి లక్ష్యం న్యూస్**

శరన్నవరాత్రి ఉత్సవాల సందడి మొదలైన క్షణం నుంచి ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మవారి ఆలయం భక్తుల రద్దీతో కిక్కిరిసి పోతుంది. ప్రతిరోజు అమ్మవారిని ప్రత్యేక అలంకారంలో దర్శించేందుకు భక్తులు దూరదూరాల నుంచి తరలి వస్తున్నారు. అమ్మవారి అలంకార దర్శనం కేవలం భక్తి పరంగా మాత్రమే కాక, పురాణాలు, ఆధ్యాత్మికత, సాంప్రదాయం కలగలిసి ఉన్న ఒక దివ్య అనుభూతిగా నిలుస్తోంది.పురాణ మూలాలు %-% దేవతల సమ్మేళనం

పురాణాల ప్రకారం మహిషాసురుడు అనే రాక్షసాధిపతి దుర్మార్గాలను అరికట్టడానికి సకల దేవతలు తమ తమ శక్తులను సమ్మిళితం చేశారు. ఆ దివ్యశక్తి రూపమే దుర్గామాత. దేవతలందరూ ఆయుధాలతో పాటు ప్రత్యేక ఆభరణాలను, వస్త్రములను కూడా అమ్మవారికి సమర్పించారని శాస్త్రాలు చెబుతున్నాయి.ఇంద్రుడు సమర్పించిన మకుటం విజయానికి ప్రతీక.

చంద్రుడు ప్రసాదించిన చంద్రకళ శాంతి, కాంతి సంకేతం.వరుణుడు ఇచ్చిన కంకణాలు శక్తి ప్రవాహాన్ని సూచిస్తాయి.హిమవంతుడు సమర్పించిన వస్త్రములు పవిత్రతను ప్రతిబింబిస్తాయి.

కుబేరుడు ఇచ్చిన రత్నాభరణాలు సంపద, సౌభాగ్యాలను సూచిస్తాయి.ఈ అలంకారాలన్నీ దుర్గామాత దివ్య కాంతిని మరింతగా ఉత్తేజితం చేయగా, భక్తుల దృష్టిలో అమ్మవారు కేవలం యుద్ధ దేవత మాత్రమే కాక, సౌందర్యం, శక్తి, సంపద, శాంతి, విజయం అన్నీ కలిసిన జగన్మాతగా నిలిచారు.

**ఆలయ వాతావరణం - భక్తుల అనుభూతులు**

ఇంద్రకీలాద్రిపై పగలు రాత్రి తేడా లేకుండా భక్తుల రాకపోకలు కొనసాగుతున్నాయి. గంటల తరబడి క్యూలలో నిలబడి అమ్మవారి దర్శనం పొందిన తర్వాత భక్తులు అపారమైన సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "అమ్మవారి కిరీటాన్ని చూడగానే మనసులో విజయం సాధించాలన్న నమ్మకం కలుగుతుంది. ఆభరణాలు మనలో సద్గుణాలను పెంపొందించుకోవాలని గుర్తుచేస్తున్నాయి" అని ఒక భక్తుడు తెలిపాడు.మరో మహిళా భక్తురాలు మాట్లాడుతూ - "ప్రతి రోజు కొత్త అలంకారం చూడటం వలన మనసు ప్రశాంతంగా మారుతుంది. అమ్మవారి ముఖంలో కనిపించే దివ్యకాంతి మన కష్టాలను తొలగించే శక్తి కలిగి ఉందనే నమ్మకం కలుగుతుంది" అని అభిప్రాయపడ్డారు.









**భక్తుల విశ్వాసం - ఆధ్యాత్మిక బోధ**

భక్తుల నమ్మకం ప్రకారం, అమ్మవారి అలంకారాలను దర్శించుకోవడం ద్వారా వారు తమ జీవితంలో ధైర్యం, శాంతి, సమృద్ధి పొందుతారని విశ్వాసం. "అమ్మవారి రూపాన్ని చూసిన వెంటనే మనలో చెడును జయించాలన్న ధైర్యం ఉత్పన్నమవుతుంది. మనసు సద్గుణాలతో అలంకరించుకోవాలని అమ్మవారి రూపమే బోధిస్తోంది" అని ఓ భక్తుడు అన్నారు.నవరాత్రి రోజుల్లో రాష్ట్రం నలుమూలలతో పాటు పొరుగు రాష్ట్రాలనుంచీ కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారు. రాత్రివేళల్లో దీపాల కాంతులతో మెరిసే ఇంద్రకీలాద్రి దుర్గామాత అలంకార దర్శనం ప్రత్యేక ఆకర్షణగా మారుతుంది. పండుగ వాతావరణంలో అమ్మవారి గర్భగృహం నుంచి వెలువడే కాంతి, గంటల మ్రోగింపు, మంత్రోచ్చారణలు కలగలిపి భక్తుల హృదయాలను పవిత్రం చేస్తాయి.దుర్గామాత అలంకారం విశిష్టత కేవలం దేవతా సౌందర్యాన్ని ఆరాధించడం కాదు. ప్రతి ఆభరణం, ప్రతి వస్త్రం, ప్రతి అలంకారం ఒక లోతైన బోధను అందిస్తుంది. ధర్మాన్ని రక్షించేది, చెడును సంహరించేది, సద్గుణాలను అలంకరించేది, భక్తులకు ధైర్యం ప్రసాదించేది దుర్గామాతే అన్న సందేశాన్ని ఈ నవరాత్రి ఉత్సవాలు ప్రతిధ్వనిస్తున్నాయి. ప్రతిరోజూ కొత్త అలంకారంలో దర్శనమిస్తూ దుర్గామాత భక్తుల హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతి వెలిగిస్తుండటం ఈ శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక మహిమను తీసుకొచ్చింది.

# శ్రీ మహిషాసుర మద్దినీ దేవిగా దర్శనం

## ఇవ్వనున్న కనకదుర్గ అమ్మవారు.



**ఇంద్రకీలాద్రి,లక్ష్యం న్యూస్**

బుధవారం దసరా మహొత్సవాల పదోవ రోజు ఆశ్వయుజ శుద్ధ నవమి శ్రీ కనకదుర్గ అమ్మవారు శ్రీ మహిషాసుర మద్దిని దేవిగా దర్శనమిస్తారు. అష్టభుజాలతో అవతరించి సింహ సింహవాహినియై దుష్టుడైన మహిషాసురుని సంహరించి శ్రీ దుర్గాదేవి దేవతల, ఋషుల,మానవుల, కష్టాలను తొలగించింది. మహిషాసుర మద్దినీ దేవి అలంకారంలో ఉన్న శ్రీ అమ్మవారిని దర్శించడం వలన అరిష్టద్వర్గాలు నశిస్తాయి, ఫలితంగా సాత్విక భావం ఉదయిస్తుంది. సర్వ దోషాలు పటాపంచలవుతాయి. ధైర్య, స్తైర్య,విజయాలు చేకూరుతాయి. శ్రీ మహిషాసుర మద్దిని దేవిని ఆరాధించే భక్తులు అమ్మవారికి పులిహోర ( చిత్రానం,) వడపప్పు, పానకం, గారెలు అమ్మకు నివేదనగా సమర్పిస్తారు. అమ్మ ఆరాధనలో అమ్మకు బ్రౌన్ లేదా ఎరుపు కలనేత వస్త్రాలను అమ్మవారికి అలంకరిస్తారు. అమ్మవారి ఆరాధనలో అమ్మకు ప్రీతికరమైన పుష్పాలు నీలం వర్ణపు కొలువులు గాని, శంఖం పూలు గాని అమ్మవారికి సమర్పిస్తారు. ఈ విధంగా అమ్మను ఇష్టంగా పూజిస్తే భక్తుల్ని కటాక్షిస్తుందని ప్రతీదీ.

# సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి సెప్టెంబర్30(లక్ష్యంన్యూస్)** ఇంటర్నేషనల్ బిషప్ గద్దం సాధు థామస్ జూనియర్ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కొనియాడారు.మంగళవారం ఆర్.ఈ.ఐ మినిస్ట్రీస్, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి ఉపాధ్యక్షులు బిషప్ గద్దం సాధు థామస్ జూనియర్,తేజ దంపతుల కుమార్తె గద్దం హార్లీ విక్టోరియా జన్మదినం పురస్కరించుకుని గద్దం థామస్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి మాట్లాడుతూ ఆర్ఈఐ మినిస్ట్రీ ద్వారా జూనియర్ థామస్ పలువురు పాస్టర్లకు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.గతంలో కూడా ఎంతో మంది పేదలకు,పాస్టర్లకు పలు విధాలుగా సేవా కార్యక్రమాలు చేశారని ఈ రోజు తన కుమార్తె పుట్టిన రోజున దైవ సేవకులకు సహాయం చేశారని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు భగవంతుడు శక్తినివ్వాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నేత పసుపులేటి త్రిమూర్తి, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,రాష్ట్ర ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు విజయ్,హార్వెస్ట్ ఇండియా మేనేజర్,సేవారత్న సుద్దపల్లి నాగరాజ,కౌన్సిలర్ దేసు యుగంధర్,టీడీపీ నాయకులు రావి తేజ, కోళ్లపూడి రాజు,జాషువా తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ దుర్గా దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకున్న

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ .



**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్**

మంగళవారం శుద్ధ అష్టమి దసరా మహొత్సవాలలో తొమ్మిదో రోజు శ్రీ దుర్గాదేవి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ హరి జవహర్ లాల్ కుటుంబ సమేతంగా దేవస్థానానికి విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి శీనా నాయక్ ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం చేయించిన అనంతరం ఆలయ వేద మండపం నందు పండితులు, వైదిక్ కమిటీ ప్రత్యేక ఆశీర్వచనములు అందజేసిన్నారు. శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదములు అందజేసిన్నారు.

# అక్టోబర్ 2 న గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలకు ,

# జంతు వధశాలలకు సెలవు ప్రకటించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 30**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం, చికెన్, చేపలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నగరంలో వేటమాసం, కోడి మాంసం,



చేపలు, రొయ్యలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనందున సంబంధిత దుఖాణాలు, జంతు వధశాలలు మూసివేయాలని, అతిక్రమించి ఎవరైనా తమ దుకాణాలను తెరిచి మాంసము, చేపలు, రొయ్యలు విక్రయించిన, జంతు వధ శాలలు తెరిచిన యెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగునని కమిషనర్ తెలియజేశారు.

# నాగార్జునసాగర్ రైట్ కెనాల్లో ఇద్దరు విద్యార్థుల గల్లంతు

**నకరికల్లు,సెప్టెంబర్ 30(లక్ష్యం న్యూస్):**

నకరికల్లు మండలం గుండ్లపల్లి వద్ద విషాదం.నాగార్జున సాగర్ కుడి కాలువలో ఈతకు దిగిన నలుగురు విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులు గల్లంతు.అందిన సమాచారం మేరకు నలుగురు విద్యార్థులు గుంటూరు సమీపంలో వున్న ఆర్కా కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు.ప్రస్తుతం దసరా సెలవులు కావడంతో నకరికల్లు మండలం గుండ్లపల్లిలోని స్నేహితుడు షమీర్ వలి ఇంటికి మిగిలిన ముగ్గురు విద్యార్థులు వచ్చివున్నారు.నలుగురు కలిసి నాగార్జునసాగర్ రైట్ కెనాల్ కు ఈతకు వెళ్లగానలుగురిలో ఇద్దరు యువకులు గల్లంతు,మరో ఇద్దరు యువకులు సురక్షితం.గల్లంతైన ఇద్దరు విద్యార్థులు రూపస్,హర్షద్.రూపస్ స్వస్థలం చీరాల వద్ద ఈపూరు పాలెం కాగా,హర్షద్ స్వస్థలం చిలకలూరిపేటగా గుర్తించిన పోలీసులు.గల్లంతైన రూపస్,హర్షద్ కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు.

# క్రైస్తవుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టాన్ని

# కోరుతూ భారీ ర్యాలీ



**నరసరావుపేట సెప్టెంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

క్రైస్తవుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టాన్ని కోరుతూ భారీ ర్యాలీ జరిపిన క్రైస్తవులు.ఈ రోజున నరసరావుపేట పట్టణం వెస్ట్ పారిస్ లూథరన్ చర్చి నుండి పల్నాడు కలెక్టరేట్ వరకు పలు క్రైస్తవ సంఘాలు ప్రధానంగా యూపీఎఫ్ఎన్, రొంపిచర్ల మండల పాస్టర్ల ఫెలోషిప్, లూథరన్ చర్చ్ ఆర్.సి.యం చర్చ్ నా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది.తొలుత వెస్ట్ ప్యారిస్ చర్చి కమ్యూనిటీ హాలులో ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ పలు ప్రధాన క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరిగింది. ర్యాలీ అనంతరం కలెక్టర్ కి మెమోరాండం ఇచ్చారు.

# కత్తి కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నాగార్జున.



కిరణ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి మేరుగా నాగార్జున

**కర్లపాలెం సెప్టెంబర్ 30 లక్ష్యం న్యూస్.**

కర్లపాలెం మండలం వైసీపీ నాయకులు బుద్దాం గ్రామానికి చెందిన కత్తి కిరణ్ తండ్రి కత్తి ఆదాము ఇటీవల మృతి చెందగా మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షుడు మేరుగా నాగార్జున పరామర్శించారు.బాపట్ల విచ్చేసిన ఆయన బుద్దాం వెళ్ళి కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట మండల కన్వీనర్ ఏడుకొండలు, ట్రేడ్ యూనియన్ నాయకులు నాగేశ్వరరెడ్డి, అంబేద్కర్ సేవా సమాజం గౌరవాధ్యక్షుడు పరమానంద కుమార్, నాయకులు ,డేవిడ్,మండే విజయకుమార్ పేర్లి రాజేష్,నిరీక్షణరావు తదితరులు ఉన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO